SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో కలుపదుచున్నది
ప్రతివారం తప్పక చదువుకుంటారా?

ఆంధ్రపత్రిక

303797

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (స్ర) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మద్రాసు-17

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ★★★ విజయవాడ సోమవారం 12-7-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 102 6 పుటలు 15 పైసలు

భూగరిష్ఠపరిమితిచట్టంకింద 5 ఏడాది మిగులు భూములన్నీ స్వాధీనం

ప్రభుత్వం నిర్ణయంపై ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఇంతవరకు పది లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచినట్టు వివరణ

డిగ్రీ కోర్సులు ఇంగ్లీషుకూడా బోధనా భాషగా కొనసాగుతుందని స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 11 :

మొదట రూపొందించిన భూ గరిష్ఠ పరిమితి చట్టం కింద ఈ సంవత్సరాంతానికి రాష్ట్రంలోని మిగులు భూమి అంతటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ తెలిపారు.

జిల్లా కలెక్టర్ల మూడు రోజుల సభలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలి భూగరిష్ఠ పరిమితి సవరణ చట్టం క్రింద మిగులు భూమిని స్వాధీనం చేసుకునే సందర్భంలో, చెరకు భూములు, పండ్ల తోటలకు ఉన్న మినహాయింపు రద్దు చేసే విషయంలో కొన్ని ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొంటున్నదని, రానున్న రెండు మాసాలలో వీటిని అధిగమించి, మిగులుభూమి స్వాధీనానికి తేదీ నిర్ణయించబడగలదని చెప్పారు.

కళాశాలల్లో డిగ్రీ కోర్సులలో బోధనా భాషపై ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఇంగ్లీషును బోధనా భాష నుంచి పూర్తిగా తొలగించడం జరగదన్నారు. ఇంగ్లీషు భాషలో 40 శాతం మించి మార్కులు వచ్చిన విద్యార్థులు ఇంగ్లీషు బోధనా భాష కావాలని అనుకుంటే, వారికి ఆ సౌకర్యం కల్పించబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ భూముల కేటాయింపు కార్యక్రమం కింద ప్రభుత్వం ఇప్పటికే 10 లక్షల ఎకరాల భూమిని భూమిలేని పేద వారికి పంచిందని, 1972 మార్చి వరకు ఈ కార్యక్రమం విస్తృతిని మరి 2 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరానికిగాను ఈ కార్యక్రమం క్రింద రు. 3.5 కోట్లు వ్యయం చేయవలసి లక్ష్యం నిర్ధారించబడింది. ఈ పనుల నిర్వహణ సాధ్యమైనంత మేరకు సహకార సంఘాలు, కంట్రాక్టర్ల బదులు నిరుద్యోగులైన ఇంజనీర్ల ద్వారా చేయించవలసిన. నిరుద్యోగ ఇంజనీర్ల విషయంలో డిపాజిట్ చెల్లింపు నిబంధనను తొలగించేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సౌకర్యం అటుంచి ఈ పనుల నిర్వహణకు వారికి కొంత ఆర్థికపరమైన సాయం కూడా చెల్లించటం జరుగుతుంది.

మూడు రోజులు జరిగిన కలెక్టర్ల సమావేశంలో అభివృద్ధిని వేగిరపరచటం గురించి జిల్లా పరిపాలనను మెరుగుగా పరచటం గురించి వివిధ విషయాలు చర్చించారు.

సమావేశంలో జరిగిన చర్చలలో అధిక భాగం వెనుకబడిన వర్గాల వారి ప్రయోజనానికి ఉద్దేశించిన పథకాల అమలు గురించి జరిగినవి అని ప్రభుత్వము విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సన్నకారు రైతుల సహాయ పథకాల సందర్భంగా, 25 వేల మందికి సహాయం అందించాలని గుర్తించటం జరిగింది. సహకార సంఘాల నుంచి వారు అప్పులు పొందటంలో ఇబ్బందులు తొలగింపటానికి పాతపు డిపాజిట్‌లకు సంబంధించిన షరతులను, సేరు ధనానికి సంబంధించిన షరతులను ఎత్తివేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో, రిజిస్ట్రేషన్, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్ ఫీజు చెల్లింపు అవసరాన్ని కూడా తొలగించాలని నిర్ణయించబడింది.

సన్నకారు రైతులకు వాణిజ్య బ్యాంకులు ఇప్పటికంటే అధికంగా సహాయం చేయటకు ముందుకు రావాలని సమావేశం అభిప్రాయపడింది.

పూచికత్తులు లేకుండా పాడి పరిశ్రమలకు గొర్రెలను కొనుటకు తదితరమైన వాటిని రు. 2 వేల మేరకు ఋణాలు ఇవ్వవచ్చని ఇటీవల రిజర్వు బ్యాంకు ఇచ్చిన అనుమతిని పూర్తిగా వినియోగించుకొనాలని నిర్ణయించబడింది.

చేతి వృత్తుల వారు, కుమ్మరులు, వడ్రంగులు, కమ్మరులు, బజికులు, దర్జీలు మొదలైన వారికి ప్రత్యేక సహాయపథకాలను రూపొందించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆలస్యం లేకుండా పరిపాలనా నిర్వహణ జరగాలనే ప్రత్యేక దృష్టిలో పరిపాలనా నిర్వహణ మెరుగు చేసే పద్ధతులను గురించి కూడా చర్చించారు. ప్రజల జీవితపు ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా యంత్రాంగాన్ని మార్చి చేయాలనే అనుభవాన్ని గుర్తించారు. తీవ్రమైన నేరాలపై దీర్ఘకాలం విచారణ జరగాలనే విషయం గురించి, అక్షణమే కొన్ని చర్యలు అధికారాలు జిల్లాధికంగా ఇచ్చివేయటానికి సంబంధించి పరిపాలనా నిర్వహణవిధానాలు సూక్ష్మీకరించుటకు సంబంధించి ఆలోచించవచ్చునని అభిప్రాయపడ్డారు.

ఈ విషయమై వివరంగా పరిశీలించి సిఫార్సు చేసే నిమిత్తం (ఆ సిఫార్సులు 1971 ఆగస్టు 15 లోగా అమలు చేసేందుకుగానుఒక పరిశీలక బృందాన్ని నియమించారు అన్నారు.

(మిగతా 8 వ. కాలంలో)

పోలీసు కాల్పులలో గిరిజన నక్సలైట్ నాయకుని మృతి

హైదరాబాదు, జూలై 11 : శ్రీకాకుళం జిల్లాలోని పిరిడి కొండల ప్రాంతంలోనిస్థానికులతో జరిగిన తుపాకీ కాల్పుల సంఘర్షణలో గిరిజన నక్సలైట్ నాయకుడు పవర గంగడు మృతి చెందినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంలో తెలియ వచ్చింది.

పోలీసులు, కొడిపల్లి గ్రామంలోని గుట్టల ప్రాంతంలో దాడి చేస్తూ ఉండగా, ఆరుగురు నక్సలైట్‌లు ముటా పోలీసు బృందంపై కాల్పులు జరిపారు. పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. అప్పుడు నక్సలైట్‌లు అడవులలోకి పారిపోయారు.

పోలీసులు గారు మొదట కనిపించినట్లుగా మూడుగా, ఒక నక్సలైటు మృతి చెందటం గమనించారు. ఆ తర్వాత, మరణించిన వ్యక్తి పవర గంగడు అని గుర్తించటం జరిగింది. అతనివద్ద ఒక తుపాకీ, కొంత సాహిత్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు ఎదురు కాల్పులు జరిపినప్పుడు వారు స్త్రీలతోసహా 7గురు అతివాదులు తప్పించుకోవటానికి ప్రయత్నించారట. మరొక పోలీసు బృందం వారిని తరుముకొని పోయి, ఒక స్త్రీని పట్టుకొని ఆమె దగ్గర నుంచి రెండు నాటు బాంబులను, ఒక రివాల్వరును స్వాధీనం చేసుకున్నారు.

పేదలకు పంచినట్టు వివరణ

డిగ్రీ కోర్సులు ఇంగ్లీషుకూడా బోధనా భాషగా కొనసాగుతుందని స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 11 :

మొదట రూపొందించిన భూ గరిష్ఠ పరిమితి చట్టం కింద ఈ సంవత్సరాంతానికి రాష్ట్రంలోని మిగులు భూమి అంతటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ తెలిపారు.

జిల్లా కలెక్టర్ల మూడు రోజుల సభలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలి భూగరిష్ఠ పరిమితి సవరణ చట్టం క్రింద మిగులు భూమిని స్వాధీనం చేసుకునే సందర్భంలో, చెరకు భూములు, పండ్ల తోటలకు ఉన్న మినహాయింపు రద్దు చేసే విషయంలో కొన్ని ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొంటున్నదని, రానున్న రెండు మాసాలలో వీటిని అధిగమించి, మిగులుభూమి స్వాధీనానికి తేదీ నిర్ణయించబడగలదని చెప్పారు.

కళాశాలల్లో డిగ్రీ కోర్సులలో బోధనా భాషపై ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఇంగ్లీషును బోధనా భాష నుంచి పూర్తిగా తొలగించడం జరగదన్నారు. ఇంగ్లీషు భాషలో 40 శాతం మించి మార్కులు వచ్చిన విద్యార్థులు ఇంగ్లీషు బోధనా భాష కావాలని అనుకుంటే, వారికి ఆ సౌకర్యం కల్పించబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ భూముల కేటాయింపు కార్యక్రమం కింద ప్రభుత్వం ఇప్పటికే 10 లక్షల ఎకరాల భూమిని భూమిలేని పేద వారికి పంచిందని, 1972 మార్చి వరకు ఈ కార్యక్రమం విస్తృతిని మరి 2 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరానికిగాను ఈ కార్యక్రమం క్రింద రు. 3.5 కోట్లు వ్యయం చేయవలసి లక్ష్యం నిర్ధారించబడింది. ఈ పనుల నిర్వహణ సాధ్యమైనంత మేరకు సహకార సంఘాలు, కంట్రాక్టర్ల బదులు నిరుద్యోగులైన ఇంజనీర్ల ద్వారా చేయించవలసిన. నిరుద్యోగ ఇంజనీర్ల విషయంలో డిపాజిట్ చెల్లింపు నిబంధనను తొలగించేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సౌకర్యం అటుంచి ఈ పనుల నిర్వహణకు వారికి కొంత ఆర్థికపరమైన సాయం కూడా చెల్లించటం జరుగుతుంది.

మూడు రోజులు జరిగిన కలెక్టర్ల సమావేశంలో అభివృద్ధిని వేగిరపరచటం గురించి జిల్లా పరిపాలనను మెరుగుగా పరచటం గురించి వివిధ విషయాలు చర్చించారు.

సమావేశంలో జరిగిన చర్చలలో అధిక భాగం వెనుకబడిన వర్గాల వారి ప్రయోజనానికి ఉద్దేశించిన పథకాల అమలు గురించి జరిగినవి అని ప్రభుత్వము విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సన్నకారు రైతుల సహాయ పథకాల సందర్భంగా, 25 వేల మందికి సహాయం అందించాలని గుర్తించటం జరిగింది. సహకార సంఘాల నుంచి వారు అప్పులు పొందటంలో ఇబ్బందులు తొలగింపటానికి పాతపు డిపాజిట్‌లకు సంబంధించిన షరతులను, సేరు ధనానికి సంబంధించిన షరతులను ఎత్తివేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో, రిజిస్ట్రేషన్, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్ ఫీజు చెల్లింపు అవసరాన్ని కూడా తొలగించాలని నిర్ణయించబడింది.

సన్నకారు రైతులకు వాణిజ్య బ్యాంకులు ఇప్పటికంటే అధికంగా సహాయం చేయుటకు ముందుకు రావాలని సమావేశం అభిప్రాయపడింది.

పూచికత్తులు లేకుండా పాడి పరిశ్రమలకు గొర్రెలను కొనుటకు తదితరమైన వాటిని రు. 2 వేల మేరకు ఋణాలు ఇవ్వవచ్చని ఇటీవల రిజర్వు బ్యాంకు ఇచ్చిన అనుమతిని పూర్తిగా వినియోగించుకొనాలని నిర్ణయించబడింది.

చేతి వృత్తుల వారు, కుమ్మరులు, వడ్రంగులు, కమ్మరులు, బజికులు, దర్జీలు మొదలైన వారికి ప్రత్యేక సహాయపథకాలను రూపొందించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆలస్యం లేకుండా పరిపాలనా నిర్వహణ జరగాలనే ప్రత్యేక దృష్టిలో పరిపాలనా నిర్వహణ మెరుగు చేసే పద్ధతులను గురించి కూడా చర్చించారు. ప్రజల జీవితపు ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా యంత్రాంగాన్ని మార్చి చేయాలనే అనుభవాన్ని గుర్తించారు. తీవ్రమైన నేరాలపై దీర్ఘకాలం విచారణ జరగాలనే విషయం గురించి, అక్షణమే కొన్ని చర్యలు అధికారాలు జిల్లాధికంగా ఇచ్చివేయటానికి సంబంధించి పరిపాలనా నిర్వహణవిధానాలు సూక్ష్మీకరించుటకు సంబంధించి ఆలోచించవచ్చునని అభిప్రాయపడ్డారు.

ఈ విషయమై వివరంగా పరిశీలించి సిఫార్సు చేసే నిమిత్తం (ఆ సిఫార్సులు 1971 ఆగస్టు 15 లోగా అమలు చేసేందుకుగానుఒక పరిశీలక బృందాన్ని నియమించారు అన్నారు.

(మిగతా 8 వ. కాలంలో)

కాకినాడ ఆసుపత్రిలో ఒంటికన్ను శిశు జననం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జూలై 11 : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు ఉదయం 11 గం. లకు ఒంటికన్ను శిశువు జన్మించి, రెండు గంటలకే చనిపోయింది.

ఈ శిశువుకు నుదుటిమధ్య భాగంలో ఒక కన్ను మాత్రమేవుంది. ముక్కు లేదు. శరీరంలో మిగిలిన అవయవాలన్నీ మామూలుగానేవున్నాయి. బ్రతికివున్న రెండు గంటలు నోటితో గాలి పీల్చుకున్నది.

పారిపోవడానికి యత్నించిన ఖైదీలపై కాల్పులు: 5గురి మృతి

— ఆలీపూర్ జైలులో సంఘటన

కలకత్తా, జూలై 11 : నేటి ఉదయం దక్షిణ కలకత్తాలోని ఆలీపూర్ స్పెషల్ జైలు నుంచి తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించిన ఖయిదీలపై వార్డర్లు, కాల్పులు జరపగా అయిదుగురు ఖయిదీలు మరణించారు. మరి నలుగురు గాయపడ్డారు.

జైలులోపల ఖయిదీలు జరిపిన దాడిలో హెడ్ వార్డర్ సహా ఇద్దరు వార్డర్లు తీవ్రంగా గాయపడ్డారు.

కలకత్తా దక్షిణ డివిజన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ బి. కె. సహా పోలీసులకు ఈ సంఘటనను గురించిన వివరాలు తెలియజేస్తూ, స్పెషల్ జైలు లోని ఒక తలుపు చప్పుడు కాగా వార్డర్లు తలుపు తెరవగానే వెంటనే 50 మంది ఖయిదీలు దాడి చేసి వార్డర్లను కత్తితో పొడిచారని చెప్పారు.

ఖయిదీలు ప్రక్కన వున్న నిచ్చెన సహాయంతో సరిహద్దు గోడ నెక్కడం తమకు బోయారని ఇది చూసి కొంతమంది వార్డర్లు జైలు అరుపు సోగించి, ఖయిదీలను అడ్డుకున్నారని, మరి కొంతమంది వార్డర్లు బయట నుంచి జైలు ప్రాంతం చుట్టముట్టారని ఆయన చెప్పారు.

ఈ లోగా హెడ్‌వార్డర్లు ఖయిదీల ఇబ్బందిలో కొట్టగా అక్కడ తీవ్రంగా గాయపడ్డారు. ఖయిదీలు జైలు గోడ ఎక్కడం చూసి వార్డర్లు కాల్పులు జరిపారని ముగ్గురు ఖయిదీలు అక్కడికక్కడే మరణించారని మిలాకడు గాయపడ్డారని శ్రీ సహా చెప్పారు. నలుగురు కైదీలు గోడ దాటగలిగారని, వారు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వార్డర్లు వెంటనే ప్రజల సహాయంతో వారిని అడ్డగించగలిగారని ఆయన చెప్పారు.

మరి నలుగురు ఖయిదీలు ఏ విధంగా గాయపడినదీ వెంటనే తెలియలేదని, కాని మొత్తం అయిదుగురు ఖయిదీలను అక్కడ పత్రికలో చేర్చగా ఇద్దరు గాయాలతో మరణించారని ఆయన తెలిపారు. గాయపడిన హెడ్ వార్డర్ పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఆలీపూర్ స్పెషల్ జైలులో 895 మంది ఖయిదీలు వున్నారు.

బావికూలి 17మంది మృతి

ఆల్వార్ జిల్లా గ్రామంలో దుర్ఘటన

జైపూరు, జూలై 11 : ఆల్వార్‌జిల్లాలోని ఒక గ్రామంలో అటు మొత్తం గురు వారసభ్యులు ఒకపాత బావి స్థానమట్టాలు పుష్కట్టడం కూలిపోయి బావిలోపడినవి ఫలితంగా 17మంది మృతి చెందారు. వారిలో అయిదుగురుస్త్రీలు, 12 మంది పిల్లలు వున్నారు. మరో 6 గురు గాయాలతో గాయపడ్డారు. ఈ సంఘటన గురించి ఇక్కడకు అందిన సమాచారం బట్టి గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రిలో చేర్చారు. చనిపోయిన 12 మంది పిల్లలలో అయిదుగురు బాలురు, 7 గురు బాలికలు అని తెలుస్తున్నది.

జరిగింది.

ఘటనలో 30 మంది స్త్రీలు, పిల్లలు బావి చుట్టూ నీళ్ళ తోడేందుకు కట్టిన పట్టెం మీద ఉత్సవం అయింతర్వాత కూడా కూర్చుని వున్నారు. వారందరికీరావు మూలంగా 60 అడుగుల లోతైన ఆ బావి చుట్టూ కట్టడం కూలివారు బావిలో పడి పోయారు. ఈ దుర్వార్త విని తమ ప్రాణాలైనా లెక్కచేయకుండా గ్రామస్తులు బావిలోకి దూకి ఆరుగురు పిల్లలను రక్షించగలిగారు. ఈ ప్రమాద వార్త విని జిల్లా కలెక్టరు ఇతర అధికారులు హుటాహుటిగా ఇక్కడకు 80 మైళ్ళ వున్న ఆ గ్రామానికి వైద్య బృందాన్ని తీసుకొని వెళ్లారు.

గాయపడినవారికి ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రిలో చేర్చారు. చనిపోయిన 12 మంది పిల్లలలో అయిదుగురు బాలురు, 7 గురు బాలికలు అని తెలుస్తున్నది.

దుర్భిక్ష పీడిత జిల్లాలలో గ్రామీణ కార్యక్రమాలు

స్థానికి కేంద్రంచే రు 71 లక్షలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 11 : దుర్భిక్షపీడిత జిల్లాలలో చిన్ననీటిపారుదల పథకాలను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పనుల కార్యక్రమము కోసం కేంద్రప్రభుత్వం రు. 70.63 లక్షలు మంజూరుచేసింది.

ఈ గ్రామీణ పనుల కార్యక్రమాన్ని అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, మహబూబ్‌నగరం జిల్లాలలోనూ, ఒంగోలు జిల్లాలోని మార్కాపూర్, గిద్దలూరు తాలూకాలలోనూ నిర్వహిస్తారు.

కార్యక్రమంలో చేపట్టు పథకాలు ఏ దశలో ఉన్నదీ 1971 మార్చి మాసంలో సమీక్షించిన అనంతరము 1970—71లో ఖర్చు చేసేందుకు ఈ దిగువ మొత్తాలను నిర్ణయించడం జరిగింది. కర్నూలు— రు. 5 లక్షలు, కడప— రు. 1.50 లక్షలు, చిత్తూరు —రు. 2 లక్షలు, అనంతపూరు— రు. 2.70 లక్షలు, ఒంగోలు— రు. 7.20 లక్షలు, మహబూబ్‌నగర్— రు.7 లక్షలు.

1970—71లో అయిన ఖర్చు రు. 28.19 లక్షలు. నాలుగు సంవత్సరాల బృహత్ ప్రణాళికలో భాగంగా, ఈ కార్యక్రమం 1970—71లో ప్రారంభమైంది. 1971—72, 1972—73, 1973—74 సంవత్సరాల కార్యక్రమం ఖరారు అవుతోంది.

"...కళ్ళ కంటికి వెళ్ళింది. కాళ్ళకి కుక్కలు వాళ్ళ, సొంతదేశానికి వెళ్ళి సాధించారు"

4 వ పేజీలో తరువాయి

చుటకు నిర్ణయించబడింది.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేసే విషయం కూడా చర్చించారు.

జిల్లా పారిశ్రామిక అభివృద్ధి పథకాలు చేపట్టబడిన విషయం గుర్తించి తదుపరి చర్యలు తీసుకోటం అవసరమని కలెక్టరుల సమావేశం అభిప్రాయ పడింది.

గిరిజన ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధి పెంపొందించడం అవశ్యకం అని గుర్తించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాటాల వలన ప్రయోజనం [illegible] అభిచేందుకు ప్ర[illegible] అవసరమని అంగీకరించారు.

జిల్లాలలోని అన్ని అభివృద్ధి పనులలోను సంఘిక సంస్థల కార్యక్రమాలలోను జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు పరిగణించతగిన విధంగా పాల్గొనటం అవశ్యకమని కలెక్టర్ల సమావేశం వారు గట్టిగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

—:o:—

శ్రీ చొక్కారావు చర్చలు

హైదరాబాద్, జూలై 11 : ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు శుక్రవారము సాయంత్రము ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలిశారు.

మొరాకోలో సైనిక తిరుగుబాటు విఫలం

రాజు హసన్ ప్రకటన : కీలక కేంద్రాల పునః స్వాధీనం : మామూలు స్థితి పునరుద్ధరణ

రాబట్, జూలై 11 :

మొరాకోలో నిన్న జరిగిన సైనిక తిరుగుబాటు రాజు హసన్ అణచివేశారు. ఈ తిరుగుబాటులో సుమారు 30 మంది మంత్రులు, అధికారులు, సైన్యాధికారులు మరణించారు.

ప్రభుత్వ దళాలు నిన్న రాత్రి, తిరుగుబాటుదారుల అదీనంలో వున్న సైనిక ప్రధాన కార్యాలయాన్ని, రేడియో కేంద్రాన్ని తిరిగి స్వాధీనపరచుకున్నవి. మొరాకో రాజు హసన్ నేటి ఉదయం రేడియోలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:

తిరుగుబాటుదారులు జరిపిన దాడులలో ముగ్గురు సైన్యాధికారులు, పెక్కుమంది సైనికులు, పౌరులు మరణించారు. నాపై జరిపిన హత్యాయత్నం విఫలమైంది. దేశంలో శాంతి పరిస్థితులను అధిగమించవలసి వున్నది.

తిరుగుబాటును పదిమంది సైన్యాధికారులు కార్యరూపకత్వం వహించారు. వీరితో సైనిక దళాల కళాశాల కమాండర్ జనరల్ మహమ్మద్ మెదూబా ముఖ్య వారుకుడు.

మేము నిన్న మధ్యాహ్నం విందులో వుండగా ఈ దాడి జరిగింది. ఈ దాడిలో పెక్కుమంది మరణించారు.

తిరుగుబాటుదారులు నిన్న రాజప్రాసాదంలోని ఒకగదిలో రెండు గంటలపాటు బందీగా వుంచారు. వారు తలపై నా చేతులు వుంచి, గదిలో నుంచి బయటకు తీసుకు వచ్చారు. ఒక అధికారిమాత్రం తన వెంట రావలసిందిగా కోరాడు.

ఆ అధికారి నాకు వందనం చేశాడు. అతడు సైనిక కళాశాలకు చెందినవాడు. తమను అధికారులు పెడ్రతోపట్టించినట్లు తెలిపాడు. సైన్యంలో అధిక సంఖ్యాకులు రాజుకు విధేయులై వున్నట్లు తెలియవచ్చింది.

తిరుగుబాటుదారులను బలపరుస్తూ కొన్ని విదేశీ రేడియో స్టేషన్లు ప్రకటనలు చేశాయి. పెడ్రతోపట్టవద్దని నేను దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

భగవంతుడు మనల్ని రక్షించుగాక! అని రాజు తన ప్రసంగాన్ని ముగించారు.

రేడియో స్టేషన్‌ను ఆక్రమించుకున్న వందమంది యువ సైనికులను ప్రభుత్వ దళాలు బందీలుగా వెలుపలకు తీసుకువచ్చాయి. వీరు సైనిక కళాశాలకు చెందినవారు. వీరు తిరుగుబాటులో పాల్గొన్నారు. వీరిని లారీలో ఎక్కించి తీసుకు వెళ్లారు.

ఇప్పటికే కొంత మంది తిరుగుబాటుదారులు ప్రభుత్వ దళాలపై కాల్పులు జరుపుతున్నారని సమాచార శాఖ మంత్రి స్టైవేట్ ఫ్రెంచి రేడియో ద్వారా ప్రకటించారు. రాబట్ రేడియో స్టేషన్‌లోను, సైనిక దళాల ప్రధాన కార్యాలయంలోను పుష్కల తిరుగుబాటు సైనికులు ప్రభుత్వ దళాలకు నిన్న రాత్రి లొంగిపోయారు.

తిరుగుబాటులో సుమారు 14 వందల మంది సైనికులు పాల్గొన్నట్లు పేర్కొనబడింది. మిగతా సైనిక దళాలన్నీ రాజుకు విధేయులుగా వున్నవి. తిరుగుబాటు జరగటం తనకు ఆశ్చర్యం కలిగించినదని రాజు హసన్ చెప్పారు.

తిరుగుబాటుదారులు తిరిగి బలపరుస్తూ చేసిన ప్రకటనను ప్రస్తావించి ఆ విషయాన్ని తాను పట్టించుకోదం లేదని రాజు అన్నారు.

రేడియోలో మాట్లాడుతున్నది. హసన్ రాజేనని, ఆయన గొంతును తాను గుర్తుపట్టానని ఒక రేడియో విలేఖరి చెప్పారు.

రాజు పై హత్యాయత్నం విఫలం

రాబట్, జూలై 11 : మొరాకో సైన్యంలోని తిరుగుబాటుదారులు రాజు హసన్‌పై జరిపిన హత్యాయత్నం విఫలమైంది.

తిరుగుబాటుదారులు రాజు ప్రాసాదంపై జరిపిన దాడిలో జెర్వియం రాయబారి వాల్రెడ్ డ్రపెట్, ముగ్గురు మొరాకో సైన్యాధికారులు, మరి అనేక మంది ఇతరులు మరణించారు.

అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి సైన్యంలోని కొంతమంది అధికారులు తిరుగుబాటు లేవదీశారు.

రాబట్‌కు 16 మైళ్ల దూరంలో స్కిరాట్ అనే చోట గల రాజప్రాసాదంలో రాజు హసన్ తన 42 వ జన్మదినోత్సవాన్ని వైభవోపేతంగా జరుపుకుంటున్న సమయంలో ఈ తిరుగుబాటు చేయబడింది.

ఈ సంఘటన అనంతరం ప్రభుత్వ సైనిక దళాలు పోలీసు దళాలు సైనిక ఆకటాలలో రాజధాని నగరమైన రాబట్‌లో గస్తీ చర్యలు జరుపుతున్నవి. ప్రభుత్వ భవనాలవద్ద, కీలకమైన ప్రదేశాలలోను గట్టి కాపలా ఏర్పాటు చేయబడింది.

అయితే ఈ ప్రభుత్వ సైనిక దళాలు, పోలీసు దళాలు రాజుకు విధేయత చూపుతున్నదీ లేదా తిరుగుబాటు నాయకులపక్షాన వున్నదీ ఇంకా తెలియలేదు.

రాజు హసన్ సజీవుడేనని తనకు తెలిసినట్లు అమెరికా రాయబార కార్యాలయం ప్రతినిధి చెప్పారు. నిన్న సాయంత్రం నగరంలో చెదురు మదురుగా కాల్పులు వినిపించాయి. రాత్రి ప్రశాంతంగానే వున్నది.

మొరాకోలో 1200 మంది అమెరికా సైనికులు వున్నారు. ఇక్కడ వున్న అమెరికా పౌరులను తరలించే ఆలోచన లేదని కూడా అయన చెప్పారు.

సైనికుల తిరుగుబాటు విఫలమైందని మొరాకో వార్తా సంస్థ మాఘరెబ్ నిన్న రాత్రి ప్రకటించింది. రాజు హసన్ నిన్న రాత్రి రాజధాని రాబట్‌కు తిరిగి వచ్చారు. తెలియవచ్చింది.

తిరుగుబాటుదారులు జాతీయ రేడియో, టెలివిజన్ కేంద్రాన్ని, రాజ

(మిగతా 3వ పేజీలో)

ప్రత్యేక సమస్యలపై మితిమీరిన శ్రద్ధ ప్రజాస్వామ్యానికి హానికరం

పార్లమెంటు, శాసనసభల సంస్కరణపై సదస్సు ప్రారంభిస్తూ తమిళనాడు గవర్నర్ హెచ్చరిక

మద్రాసు, జూలై 11 : ఒక ప్రత్యేక సమస్యపై మితిమించిన శ్రద్ధ చూపే అలవాటు పట్ల తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా నేడు విచారం వ్యక్తం చేస్తూ, దీనివల్ల ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని హెచ్చరిక చేశారు.

ఇచ్చిపుచ్చుకునే సామర్థ్యంపై ప్రజాస్వామ్యం ఎక్కిల్లుతుందని కూడా అయనపేర్కొన్నారు. పార్లమెంటు, శాసన సభల సంస్కరణ అన్న విషయంపై రెండు రోజులపాటు ఇక్కడ జరుగుతున్న ఒక సదస్సును ప్రారంభిస్తూ అన్నారు. ఈ సదస్సు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (తమిళనాడు శాఖ) ఆధ్వర్యాన ఏర్పాటు అయింది.

ఇతరులకు సలహా చెప్పి, తాను దానిని అనుసరించకపోతే లేదా తిరిగి అలవాటు పట్ల కూడా గవర్నర్ విచారం వెల్లడించారు. ప్రత్యామ్నాయాన్ని చూపే సమర్థత లేకుండా విమర్శించే అలవాటును కూడా విడనాడ వలసి సమయం వచ్చిందని నేను భావిస్తున్నాను అని ఆయన అన్నారు.

రాజకీయాలలో ప్రతిభావంతులు కొరవడినట్లు బలపడిన సమస్యలు సమర్థవంతులు అధికార స్థానాలకు చేరలేనా ఉన్నారని నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలన్ని కలిగే ప్రయోజనాలు అధికారంలో ఉన్నవారికి పక్షపాతులనే దక్కితే ప్రజాస్వామ్యం ప్రమాదం పాలు అవుతుంది. అధికార కేంద్రీకరణ పట్ల ఆందోళన వ్యక్తం కావడానికి కారణమదే అని కూడా ఆయన అన్నారు.

మైసూరు రాష్ట్రం లాటరీకి మీరిచ్చే ప్రతి రూపాయి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి చేరుతుంది

ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టిన తర్వాత మిగిలే సొమ్ము మొత్తం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి ఇవ్వబడగలదు

మైసూరు స్టేట్ లాటరీ

(రెండు సీరిస్‌లు)

1,00,000 ల — 2 మొదటి బహుమతులు
50,000 ల — 2 ద్వితీయ బహుమతులు
10,000 ల — 4 తృతీయ బహుమతులు
5,000 ల — 8 చతుర్థ బహుమతులు
1,000 ల — 40 పంచమ బహుమతులు
500 ల — 100 ఆరవ బహుమతులు
100 ల — 1000 సప్తమ బహుమతులు

ఎక్కడాలేని అనేక

వ్యాపారము

1972 క్యాలెండర్లకు ఆర్డరు పంపించి, వెంటనే 40% కమిషన్ పొందండి. 250 రకాల కొత్తతరహా నమూనాలు. Syndicate Calendars PostBox-173, Cochin-2 (Kerala)

ప్రెయినింగ్

నెలకు రు 225/— జీతంగల బెస్టికల్ ఉద్యోగములకు ట్రెయినింగ్ స్కీంలు సిద్ధంగావున్నవి. వివరములకు 9" x 4" కవరు 20 పైసల స్టాంపుతో సంప్రదించుడి.

Gandhiji Technical Training Centre Rajagopalachari St., Vijayawada-2

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

తేది 1—4—1971 ఆంధ్రపత్రిక యందు ప్రకటింపబడిన నెం. 25 ఆఫ్ 1970 పథకము యొక్క ప్రకటనలో గుంటూరు జిల్లాలో కొన్ని రూట్లను జాతీయము చేయు విషయమునందు 7వ అంశము నరసరావుపేట నుండి గుంటూరు మార్గమునుగూడ విజయవాడ వరకు అని సవరించి చదువుకొనగోరడమైనది. పై పాఠమునకు ఆంధ్రపత్రికవారు మిక్కిలి విచారితులగుచున్నారు.

ప్రకటన

వి గు లా ట్రేడర్సు

దిగువపర్తివారి పిచ్చి, కాకినాడ—1
సాహిత్యసోట్ నెం. 1 కిపాల్యూషన్
1. పనుపులుగా 2. మూర్కత్వంలో 3. నిప్పు పోయుతను 4. సంకుచితభావం 5. వాదులో 6. మృత్యువు (అల్ కరక్టు 381 కూపన్లు, అల్ నిస్టెక్స్ 348 కూపన్లు, ప్రకటన వచ్చినవారికి తెలియచేయబడును)

ఎండోమెంట్సు కమీషనరు వారి కార్యాలయము

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

ప్రెసిడెంటు :— శ్రీ కె. వాసుదేవరావు బి. ఎ. ఎల్. ఎల్. కమీషనరు.

తదుపరి విచారణ, జిల్లా, పుష్పగిరిమఠం విషయములో చదువుము :— 1. కడపజిల్లా, పుష్పగిరిమఠం మేనేజరు 1966 నం. చట్టము 17 సెక్షన్ 74 క్రింద పెట్టుకున్న అర్జీ (2) తేది 12—6—71 లోగల ఈ ఆఫీసు నోటీసు నెం. 55 / 44235 / 70

ORDER NO. C 5/44235/70 / తేది 22—6—71

ఈ వ్యవహారము 5—9—1970 తేదికి అధారు విచారణకు వాయిదా కాబడి, ఈ రోజు వరకు పరిశీలనలోయుండి, తనకు సమర్పించిన అన్ని అంశములను పరిశీలించిన పిమ్మట కమీషనరు వారు ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసినారు.

పై తెలిపిన మఠం మేనేజరు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స. నెం. 648 లో గల రు. 3.40 సెంట్లు విస్తీర్ణము గల భూమిని విక్రయించుటకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసినారు.

షెడ్యూలు

భూములున్న గ్రామం పేరు, తాలూకా	స.నెం.	విస్తీర్ణం	భూమి తరహా
వేమురుగ్రామం, పులివెందులతాలూకా, కడపజిల్లా.	640	యి.సెం. 3—40	నేరి

పై మఠం మేనేజరు సదరు భూములు అమ్మకము సంస్థకు లాభదాయకమని అవసరమనియు తెలియపరచినారు. ఈ భూముల అమ్మకము విషయములో అక్షేపణలు లేదా సలహాలను కోరుతూ 1966 నం. చట్టము 17, సెక్షన్ 74 క్రింద లోగడ ప్రకటింపబడినది. కాని యెట్టి అభ్యంతరములు రాలేదు.

షెడ్యూలు దాఖలా భూములను చట్టములోని నిబంధనల మేరకు తగిన ప్రచారం చేసిన పిమ్మట, ఈ క్రింది షరతులకు లోబడి విక్రయించుటకు ఇందుమూలముగా అనుమతి ఇవ్వబడినది.

పై మఠం మేనేజరు అమ్మకపు షరతులను, పూర్వఅనుమతి కోసం ఈ కార్యాలయం ముందుగా దాఖలు చేయవలెను. అమ్మకమును ఆప్రిస్టెంట్ కమీషనరు, కడప పర్యవేక్షించవలెను. అమ్మకము ఎండోమెంట్స్ శాఖ కమీషనరు, హైదరాబాదు యొక్క పూర్వ అనుమతి లభించి ఉండవలెను. అమ్మకముకాగా రాగల క్రయ ధనమును, షెడ్యూలు బ్యాంకునందు జమ చేయవలెను.

సంగోపాధ్యాయుల స్వంత ఖర్చులపై జరుపవలయును.

(కమీషనరువారి ఉత్తర్వులతో)

కె. గోపాలన్,
పర్సనల్ అసిస్టెంట్—2

భారత ప్రభుత్వము

భాభా అటామిక్ రిసర్చి సెంటర్

SHAR ప్రాజెక్టు,
6వ అంతస్తు, శాస్త్రి భవన్, 35, హడోస్ రోడ్, మద్రాసు—6

టెండరు నోటీసు నెం SHAR/PE/18, 19&20/71—72

SHAR ప్రాజెక్టు, శ్రీహరికోట (వయా) సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద ఇచ్చిన క్రింద తెలిపిన పనులు చేయుటకు కేంద్ర పి. డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్., రైల్వేస్ మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. వారిచే ఆమోదింపబడిన పట్టీలలో పేరు గల కంట్రాక్టర్ల నుండి ఇండియా ప్రెసిడెంట్ తరపున ప్రాజెక్టు ఇంజనీరుఆఫీసులో (SHAR ప్రాజెక్టు) 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్ 35, హడోస్‌రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసునందు విడివిడిగా సీల్డు టెండర్లు దాఖలు చేయ కోరుచున్నది :—

వ. నెం.	పని వివరము	సుమారు ఖర్చు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్	టెండరుదాఖలు మొత్తం ఖర్చు
1.	కొత్తచేదుగుండి జేరోపేట వరకు ఫీడర్‌రోడ్డు— వాటర్ బవుండ్ మెకాడెమ్—	295000	7375	15 + సి.టా
2.	సూళ్లూరుపేట నుండి శ్రీహరికోట బలాడు వరకు 0నుండి 10 కి.మీ రోడ్డును వెడల్పు చేయుటకు, దృఢపరచుటకు (మిక్స్డ్ ఆస్ఫాల్ట్ సర్ఫేసింగ్ మరియు గ్రావెల్ షోల్డర్స్.	163000	4075	10 + సి.టా
3.	బకింగ్‌హామ్ కెనాల్ నుండి లాంచి పోర్టువరకు మెయిన్‌రోడ్డుకు పవర్ (గ్రౌట్ బిటుమినస్ మెకడెమ్‌సర్ఫేస్ చేయుట—	471000	10000	15 + సి.టా

షరతులు మరియు టెండరు డాకుమెంట్లను, ప్రాజెక్టు ఇంజనీరు, SHAR ప్రాజెక్ట్, C/O సుబ్రమణ్యం ఆటోమోటివ్ వర్క్ ప్రాజెక్టు, 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, హడోస్ రోడ్, మద్రాసు—6 వారి తేది 31—7—71 సా. 1—30 గంటలకు అందుకొనబడి, అదే దినం మధ్యాహ్నం 2 గం. లకు వారి ఆఫీసులో హాజరుకాగోరు టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

టెండరు డాకుమెంట్లలో వివరించిన విధముగా ధరావతు సొమ్మును చెల్లించి టెండరుదారులు నిర్ణీతపరచిన ఫారములలో టెండర్లు సీల్డ్ కవర్లలో పంపుతూ అ వివరములు కవర్లపై వ్రాయవలెను.

ప్రాజెక్టు ఇంజనీర్,

సుప్రీంకోర్టు సివిల్ అపీలు కోర్టు

C. S. No. 939 of 1971

పాలకులు: రాజా సోలోమన్ పి. అజయకుమార్ రావు & కంపెనీ.

ప్రతివాదులు: ప్రకాశం పీర సంస్థ.

లాజాతో లాక్రీడిట్ రు. 2006—67 గల అర్జులతోచేర్చి, ప్రతివాదులుండి, కాబట్టి కొనుటకై వారుచే దాఖలు చేయబడిన పై దావా ఆధారం తీర్పునకు నిమిత్తమై VIII వ అదిస్టెంటు జస్టి కోర్టులో తేది 21.7.71 ఉ. 11 గంటలకు విచారణకై నాలుగవ చేయబడి యున్నది. సి. పిచ్చయ్య,

వాదుల తరపు అడ్వకేటు, మద్రాసు—1.

తంతి & తపాలా శాఖ

టెండరు నోటీసు

విజయవాడయందలి సి.టి.ఓ. భవనమును పాడిగించుటకై ఎల్క్ట్రికల్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి&టి) హెచ్.నెం. 3—4—847 బర్కత్‌పురా, హైదరాబాద్—27 (ఏ. పి.) వారిచే సీలువేసిన అయిటము రేటు టెండర్లు తేది 22—7—71 సా. 3 గంటలవరకు దాఖలు చేయగోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1,35,595.

టెండర్లు అదే దినం సా 3—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు కావలసిన వారు సెట్టు ఒకటికి రు 10/— వంతున చెల్లించి తేది 21—7—71వరకు ప్రతిదినం సా. 3 గంటలవరకు యీ ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకై ఒరిజినల్ కరెంటు ఇన్‌కంటాక్సు సర్టిఫికేటు మరియు ఎన్లిస్టుమెంటు ప్రూఫ్ తప్పక ముందుగా దాఖలు చేయవలెను. ఇతర వివరములకు తేది 7—7—71 గల ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడగోరడమైనది.

davp 710(270)/71

గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, కాకినాడ

టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన గ్రూపులకు కాకినాడ జనరల్ ఆసుపత్రికి ది. 1.10.71 మొదలు 31—3—1972 వరకు ఆహార పదార్థములు వగైరా సప్లయి చేసే నిమిత్తము సీల్డు మేన టెండర్లు ఆసుపత్రి సూపరింటెండెంటు వారిచే వారి కార్యాలయములో తేది 2.8.1971 సోమవారం మధ్యాహ్నం పరిగా 2 గంటలకు కాని అంతకు ముందుగా కాని తీసుకొనబడును.

1. గ్రూపు IV మాంసము, చేపలు వగైరా.
2. గ్రూపు V పండ్లు.
3. గ్రూపు VI దేశవాళి కూరగాయలు బంగాళా దుంపలు వగ్రా
4. గ్రూపు VII బోగ్గు.

పై నాలుగు గ్రూపులకు సంబంధించిన షరతులు కాపీలు షెడ్యూళ్లు టెండరు ఫారములు ఒక్కొక్క గ్రూపునకు రెండేసి టెండరు ఫారములు చొప్పున ఒక్కొక్క సెట్టు ఖరీదు క్రింద రూ. 5 (అక్షరాలా అయిదు రూపాయలు) మాత్రము చెల్లించి పొందవచ్చును. ఒక్కొక్క గ్రూపు కు రూ. 5 (అక్షరాలా అయిదు రూపాయలు) చొప్పున విడివిడిగా చెలానాలను స్టేటు బ్యాంకు బ్రాంచీలలోగాని, గవర్నమెంటు ట్రెజరీలలోగాని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారి పద్దు క్రింద XXIII మిడికలు జే.—మిసిలేనియస్‌కుజమకట్టి సదరు చలానులను సూపరింటెండెంటు వారి ఆఫీసులో 26.7.1971 మొదలు దాఖలు చేసి అమ్మకపుపత్రు సదరు రూపమున ఆఫీసు వారికి చెల్లించి పై ఫారములకెట్టు పొంద వచ్చును.

తేది 1—10—1970 న గాని అంతకు పూర్వమైనను గాని తయారిచ్చారనే సంతకము చేయబడిన రూ 5000 అయిదు వేల రూపాయలకు తక్కువ కాకుండా సాల్వెన్సీ సర్టిఫికేటు అసలు ప్రతిగాని గజిటెడు ఆఫీసరుచే సర్టిఫై చేయబడిన నకలుగాని టెండరుతో జతపర్చవలెను. మరియు నిర్ణీత ఫారములో వస్తుకు(లాభాన్ని, సేల్సుటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లున్నూ టెండరుతో జతపర్చవలెను.

సూపరింటెండెంటు,
కాకినాడ. గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి
29.6.71. కాకినాడ.

కనుపర్తి గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఒంగోలుజిల్లా ఒంగోలు తాలూకా కనుపర్తి గ్రామపంచాయితీ పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను సీలువేసిన కవర్లలో టెండర్లు ది. 17—7—71 తేదీన సాయంత్రము గం. 3—00ల వరకు ఈ క్రింది సంతకము చేసినవారిచేగాని లేక వారిచే అనుమతిపొందినవారిచేగాని తీసుకొనుడి. అదే రోజు సాయంత్రము గం. 3—30 లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుదారులు ముందుగా ధరావతు చెల్లించి టెండరు ఫారములను లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు పనివేళలు నేలలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	యస్టిమేటు మొత్తము	టెండరు ధరావతు
1.	దాసరివారిపాలెంలో రోడ్డుకు డామ్ కట్టుట—	5000—00	250—00
2.	దాసరివారిపాలెంలో జెడ్. పి. రోడ్డునుండి మంచి నీళ్ల బావి వరకు కల రోడ్డును రిపేరుచేయుట.	1000—00	50—00
3.	లోపుపాలెం నుండి కుమ్మరివారిపాలెం వరకు కల రోడ్డు రిపేరు చేయుట—	1000—00	50—00
4.	పిరోరాయునిపాలెంలోని చెరువు వద్ద నుండి మంచి వరకు గల రోడ్డును రిపేరుచేయుట—	3000—00	150—00
5.	కుమ్మరివారిపాలెంలో జెడ్. పి. రోడ్డు నుండి కుమ్మరివారిపాలెం వరకు కల రోడ్డును రిపేరు చేయుట—	5000—00	250—00
6.	బకింగ్‌హాం కెనాల్ వద్ద ఒక డమ్— ఊర పెంక చెట్లను, ఇంటిగడ్డ ఒక డమ్— మొత్తం రెండు డమ్లు కట్టుట—	5000—00	250—00
7.	రామోదరాయునిపాలెంలోని త్రిరువూరి పెంక చెట్లను, ఇంటిగుండి గట్టుపట్ల పెంకచెట్లను, ఇంటివారకుగల రోడ్డును రిపేరుచేయుట—	2000—00	100—00

(సం) నడిపినేని చంద్రయ్య,
సర్పంచ్

నవతోరణం

గ్రంథావిష్కరణ

డాక్టర్ జి. వి. కృష్ణారావు సాహితీ సేవకు ప్రశంస

గుంటూరు, జులై 11 : సుప్రసిద్ధ రచయిత డాక్టర్ గవిని వెంకట కృష్ణారావుచే రచించబడిన నవతోరణం గ్రంథావిష్కరణ ఉత్సవం ఇక్కడ శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. తాలుత సాహితీ సమస్థ కార్యదర్శి శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు స్వాగతం చెప్పారు. జ. శ. సి. కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ చిప్పగిరి యయ్య చౌదరి ప్రముఖులను పరిచయం చేశారు. విజయవాడ ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు సభకు అధ్యక్షత వహించారు.

డాక్టర్ రజనీకాంతరావు వివాదాస్పదుడుగా శ్రీ కృష్ణారావు తీవ్రాలోచన చేసే బుద్ధిజీవి అని అభివర్ణించారు. ప్రతి విషయాన్ని నిశితంగా తర్కిస్తారని అన్నారు. సాహిత్య యుద్ధాలలో గడిలేరిన భీష్మాచార్యుల వంటి తాపీ ధర్మారావుతో యుద్ధానికి దిగిన ఆంధ్రనువంటి వీర సాహసికుడు శ్రీ కృష్ణారావు అని డాక్టర్ రజనీకాంతరావు పేర్కొన్నారు.

సాహితీ సమస్థ అధ్యక్షులు డాక్టర్ కె. సదాశివరావు నవతోరణం గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ చేశ కాల పరిస్థితులకు రచన అనుగుణంగా కొనసాగినప్పటికీ పాత కొత్తల మేలు కలయిక అవసరమని అన్నారు. డాక్టర్ జి. వి. కృష్ణారావుపాండిత్యప్రకర్షను కొనియాడారు.

శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ రసాలపై డాక్టర్ కృష్ణారావు చేసిన విమర్శ అసమాన్యమైనదన్నారు. అలంకార శాస్త్రములోని భిన్న భిన్న ప్రస్తావనలను సమీకరించి ఎన్నో నూతన విషయాలను నవతోరణంలో వివరించారని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. ఈ గ్రంథంలోనిదీ శాస్త్ర విషయాలేవని అన్నారు. శాస్త్ర పరిభాష తెలిసిన పండితులకే ఈ గ్రంథం అర్థమవుతుందన్నారు.

శ్రీయుతులు జి. వి. సుబ్బారాయుడు, త్రిపురనేని వెంకటేశ్వరరావు, వాళ్ల గురువు ప్రసాదరావుగారలు శ్రీ కృష్ణారావుగారి సాహిత్య సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

డాక్టర్ గవిని వెంకటకృష్ణారావు మాట్లాడుతూ ఈనాడు జాతి పిలు స్థితిలో వుంది. మృదువుగా చెబితే వినే పరిస్థితిలోలేదు. జాతి చైతన్యబద్ధం కావాలని నా ఆశయం. సమీక్షకుడుగా యదార్థవాది లోక విరోధి అన్నట్లు అందరికీ అపోకుడు. చిత్తశుద్ధి లేదని రాణించడు. చిత్తశుద్ధి పుట్టినాళ్లకు సీల్డు కూడా పుట్టడం లేదు. నా విద్యుక్త ధర్మాన్ని నేత్రపైన సంతవరకు చేశాను. అది సవలం అవుతుందాకాదా అన్న విషయంతోనాకు నిమిత్తంలేదు అని డాక్టర్ కృష్ణారావు పేర్కొన్నారు. శ్రీధరుడు ఊరి వీరయ్య వందనసమర్పణ చేశారు.

గుడివాడలో పోతనజయంతి

గుడివాడ, జులై 11: స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రాంచి గ్రంథాలయంలో పోతన మహాకవి జయంతి జరిగింది.

సివిల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ శ్రీ ఎం. వెంకటరావు సభకు అధ్యక్షత వహించారు. జయంతి సందర్భంగా శ్రీ కోడూరి శ్రీరాములు భారత సమితి అధ్యక్షులు మాతన పద్యములు ఇచ్చి సన్మానం చేశారు. పోతన ప్రతిభా విశేషములను వివరిస్తూ పలువురు ప్రసంగించారు.

సన్మానితులు తమకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు. శ్రీ దుర్గా మల్లిఖార్జునరావు వందనసమర్పణచేశారు. (స్వ)

ఏజెంట్లు కావలెను

దేనా క్యాలండర్ కార్పొరేషన్

44, దాండిని హౌస్, (స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎదుట) ఢిల్లీ—6.

ఫోన్ నెం: 271436

రేడియో క్యాలండర్లు & క్యాలండర్ పటాలకు సుప్రసిద్ధ సంస్థ. 1972 క్యాలండర్లకు ఆర్డరులు స్వీకరించుటకు ఆకర్షణీయమైన షరతులమీద ఏజెంట్లు కావలెను.

తిరుపతి వెంకటేశ్వరుని దర్శనానికి కొత్త ఏర్పాట్లు

వివిధ ప్రతిపాదనల పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11: తిరుపతికొండపై శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ స్వామి దర్శనం ఇప్పటికన్నా హెచ్చుమంది యాత్రికులు దర్శనం చేసుకునే సందర్భంలో అంతరాలయంలో కొత్తగా ఒక ద్వారం రెండవవైపు ఒక కిటికీపెట్టడానికి అభ్యంతరం లేదనిశాస్త్రపండితులు అభిప్రాయం పడినారని తెలుస్తున్నది. ఆగమశాస్త్ర పండితులు అభ్యంతరం చెప్పకపోయినా కొత్త ద్వారం పెట్టడానికి నిర్మాణ సందర్భమైన చిక్కువస్తుందట్లు చెబుతున్నారు. కొత్తగా ఒక ద్వారం పెట్టాలంటే అంతరాలయం కప్పు ఎముఖమంటనం కప్పుకలిసి ఉన్నందున వాటిని కూడా కదలించవలసిన అవసరం వస్తుందని ఇంజనీర్ల అభిప్రాయంగా ఉంది.

కప్పు కదిలిస్తేనగాని కొత్తగా ద్వారం పెట్టడానికి వీలులేకపోతే అది మళ్లీ అలోచించదగిన విషయమని, అది అంత శ్రేయస్కరం కాదని ఆగమ పండితుల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తున్నది.

కొత్త ద్వారం అమర్చే విషయంలో శాస్త్ర చర్చలు చేయడానికి జూన్ 30వ తిరుపతిలో ప్రభుత్వం నియమించిన ఉన్నత ఆగమ శాస్త్ర పండితుల సమావేశం రెండవ సారి జరిగింది. ఆ సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కొండపల్లి వాసు దేవరావు హాజరయినారు.

తిరుపతిలో రోజూ 12 గంటలు దర్శనం పెట్టినా గంటకు సేవరిస్తిత్తులోను 1590 మందిని యాత్రికులకు మించి శ్రీ వేంకటేశ్వరస్వామి మూల విరాట్టును దర్శించుకునే సౌకర్యంలేదు. మహా అయితే రోజుకు 1800 మందికంటే స్వామిదర్శనంచేయలేకుండా ఉన్నారు మే, జూన్ మాసాలలోను, బ్రహ్మోత్సవ సమయంలోను, రోజూ 30మందికు కాని 40, 50 వేల వరకు కూడా యాత్రికులు కొండకు వస్తున్నారు. అట్టి పరిస్థితులలో రోజుల తరబడి యాత్రికులు కొండమీద ఉండవలసి వస్తుంది. ఆ విధంగా రోజుల తరబడి కొండ మీద భక్తులు ఉండవల్సిరావ లేకుండా త్వరగా స్వామి దర్శనం చేసుకుని యాత్రికులు ఇళ్లకు సుఖంగా చేరే మార్గాలు ఏమి అని దేవస్థానం అధికారులు కొంతకాలంగా ఆలోచిస్తున్నారు.

దేవాదాయ శాఖా మంత్రి శ్రీ కుదిదాబా రావులింగరాజు ఈ వేసవిలో పాల రోజులు తిరుపతిలో మకాంపెట్టి దేవస్థానం ధర్మకర్తల అధ్యక్షులతోను, దేవస్థాన కార్య నిర్వాహక ఉద్యోగులతోను, దేవస్థానం యాత్రికులు ఎదుర్కొంటున్న అనేక కష్టనష్టాలతోను గూర్చి పరిష్కార మార్గాలు ఆలోచించారు. కొత్త ద్వారం పెట్టడంలో పైకప్పు కదపకుండా ఏర్పాటు చేయటంవా చేయడానికి వీలు అవుతుందేమోనని ఇంజనీరులు పరిశీలించవలసిందిగా దేవాదాయ శాఖా కమిషనర్ శ్రీ వాసుదేవరావు ఆదేశించారు.

కొత్త ద్వారం పెట్టకుండా కొండలోకి మూడు వరుసలలో భక్తులు రాకపోకలు ఏర్పాటుచేసి ఇప్పటికన్నా హెచ్చుమంది శ్రీ వేంకటేశ్వరుని దర్శనం చేయవచ్చునని ఒక సూచన కూడా అధికారులకు చేయబడింది. ఆ సూచన ప్రకారం రెండువరుసలలో భక్తులు లోపలకు పోవడము స్వామిని దర్శించుకోవడము ఆ రెండు వరుసలు కలసి తిరిగి మూడవ వరుసలో బయటకు రావడము. వీటిని బట్టి ఈ సూచన కూడా పరిశీలించాలని దేవాదాయశాఖ అధికారులు భావిస్తున్నారు.

ఏది ఏమైనప్పటికి ఎట్టి బ్రహ్మోత్సవం నాటికి సౌకర్యాలు యాత్రికులకు హెచ్చు చేయాలనే దేవాదాయ శాఖవారి తాత్పర్యంగాచేయబడుతున్నారు. ఈ సందర్భంలో ఇంజనీరుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ వాసుదేవరావు జులై 21వ తేదీన తిరుపతికి వెడుతున్నారు.

—:o:—

తెనాలిలో లైన్స్‌క్లబ్ కార్యవర్గం

తెనాలి, జులై 11: తెనాలి లయన్సు క్లబ్ నూతన కార్యవర్గము పదవీస్వీకరణోత్సవం నిన్న జరిగింది. శ్రీ డి. రామమోహనరావు అధ్యక్షతవహించారు. శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుఆహూతులకు, సంగ్రహులకు స్వాగతం చెప్పారు.

శ్రీ మేకా సుబ్బారావు వార్షిక నివేదిక చదివారు. పదవీ స్వీకరణానంతరము శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షతవహించారు.

త్వరలో దుగ్గిరాలలో ప్రయాణికుల సౌకర్యము నిర్మిస్తానని శ్రీ సత్యనారాయణరావు చెప్పారు. తెనాలిలో బాలల పార్కు ఏర్పాటు చేస్తారు.

దుగ్గిరాలలో జూనియర్ కళాశాలకు శ్రీ కంఠంపాటి నారాయణరావు (దుగ్గిరాల) రూ. 5000 లు చెక్కు ఇచ్చారు. శ్రీ ఎ. సోపాల్యప్పమూర్తి సేకరించ స్వర్ణ పతకాన్ని ఏర్పాటుచేయడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి అందజేయబడినది దీనా మంత్రి శ్రీ ఎ. భగవంతరావుకు శ్రీసత్యనారాయణరావు రూ. 2500 లకు చెక్కు ఇచ్చారు.

శ్రీ సత్యనారాయణరావు నాయకత్వములో తెనాలి లైన్సు క్లబ్ పేరుప్రఖ్యాతులు గడించ గలదని ఆశాభావము వ్యక్తపరచారు. 20 సంవత్సరాలుగా చేసిన విశేషాలు సభ్యులు సమస్యలను ప్రస్తావించారు.

యిట్టి పరిస్థితులలోను తేశల నియంత్రణం క్రింద పోలాటిని ప్రజలు ప్రజాస్వామ్యపు, ప్రజాస్వామిక సంస్థలను ధక్కదట్టించాలని అయన విజ్ఞప్తి చేశారు.

దేశంలో నిరుద్యోగ సమస్య, ధారిద్ర్య

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

Roc. No. 12 Adv./EE—I/71—72. తేది 1—7—1971

1. ఈ క్రింద వివరించిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి తిరుపతి, టి. టి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే సీల్డు టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. టెండర్లను తిరుపతి, టి.టి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—I వారికి సీల్డ కవరులో తే 26—7—71 సా॥ 3 గంటలకు లేక అంతకుముందుగానే చేరునట్లు పంపవలెను.

2. టెండరు డాకుమెంట్లను తేది 19—7—1971 నుండి 24—7—1971 వరకు (రెండు దినములు కలిసి) ఆఫీసు పని దినములలో ఆఫీసు పని వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—I టి.టి.డి తిరుమల వారి ఆఫీసు నుండి పొందవలెను. టెండరు డాకుమెంట్లు బరీదును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్ర బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు పేరిట పంపినట్లయితే టెండరు పత్రములు పొందుటకు దాఖలు చేయవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

3. టెండరు డాకుమెంట్లు, టెండర్లు తమ స్వంత బాధ్యతపై టెండరు పత్రములను టి. టి. డి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో పొందవలెను. పోస్టులో పంపబడదు.

క్రమ నెం.	పని యొక్క పేరు	పని విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు	నిర్ణీత పని పూర్తి చేయు కాలము	టెండరు ఫారము వెల	టెండరు పత్రము వెల
1.	T.R.No.112/EE—1/71—72. తిరుమలలోగల III వ సత్రత II వ విభాగము పైన కుడి వైపు I వ అంతస్తు, ఎడమ వైపు II వ అంతస్తు నిర్మించుటకు.	215000	5375	ఎల్ఎస్ యుఎస్	75	10/11
2.	T.R.No.113/EE—1/71—72 తిరుమలయందు గల III వ సత్రత III వ విభాగముపై కడమటి పైపున I వ అంతస్తు తూర్పుపైపున II వ అంతస్తును నిర్మించుటకు.	208000	5200	ఎల్ఎస్ యుఎస్	75	"
3.	T.R.No.114/EE—1/71—72 తిరుమలయందు గల III వ సత్రం IV వ విభాగముపై కుడివైపున I వ అంతస్తును ఎడమవైపున II వ అంతస్తును నిర్మించుటకు.	215000	5375	ఎల్ఎస్ యుఎస్	75	"
4.	T.R. No.115/EE—1/71—72 తిరుమలయందు గల III వ సత్రం V వ విభాగమునందు పడమటివైపున I వ అంతస్తును తూర్పు వైపున II వ అంతస్తును నిర్మించుట	214500	5365	ఎల్ఎస్ యుఎస్	75	"

(ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఉత్తర్వుల మేరకు)

టి. టి. దేవస్థానములు, తిరుపతి వి. పి.

(సం) ఎస్. సూర్యనారాయణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—I.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషన్ నెం 9 LS/SE/PC—/71—72

ప్రొసీడింగ్స్ నెం SE/P—C/LS/E1/F15/70—20 dated 5 7 1971

ఈ క్రింద తెలిపిన పనులు సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీర్, పవర్ కెనాల్ సర్కిల్, సీలేరు (పోస్టు) విశాఖజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—8—1971 సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి.

టెండర్లు 18—8—1971 తేది సా. 4 గంటలకు (భారత కాలమానం ప్రకారము) హాజరయిన టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షములో తెరిచెదరు :—

వ.నెం.	పని పేరు	పనిసుమారు విలువ	టెండరు నెమ్యాలు బరీదు సేల్స్ టాక్సు 3% తోసహా	ధరావతు	కాంట్రాక్టు కాల పరిమితి	కాంట్రాక్టు తరహా	టెండరు నెమ్యాళ్ల కొరకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేది
1	2	3	4	5	6	7	8
1.	మై. 6—7—362 వద్ద పవర్ కెనాల్‌మీద ఆడ్డముగా మైనర్ క్రాసు డ్రయినేజినిర్మాణం	211000	28	5275	18నెలలు	ఎల్ఎస్	28—7—1971
2.	మై. 7—1—137 వద్ద డిటో	150000	28	3750	డిటో	డిటో	డిటో
3.	మై. 8—5—260 వద్ద డిటో	52000	28	1300	డిటో	డిటో	డిటో
4.	మై. 8—7—646 వద్ద డిటో	45000	28	1125	డిటో	డిటో	డిటో
5.	మై. 9—1—117 వద్ద డిటో	591000	28	14775	డిటో	డిటో	డిటో
6.	మై. 9—3—480 వద్ద డిటో	64000	28	1600	డిటో	డిటో	డిటో

టెండరు నెమ్యాళ్ల కొరకు దాఖలు చేయు వ్రాతపూర్వకమైన దరఖాస్తులకు టెండరు నెమ్యాళ్ల బరీదును ప్రాజెక్టు అకవుంట్సు ఆఫీసరు, లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, మోతుగూడెం, ఆంధ్రప్రదేశ్‌వారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్సిపట్టణం బ్రాంచిమీద లేదా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీలేరు (పైడాగేజిల్లా, ఆంధ్రప్రదేశ్) బ్రాంచిమీద డిమాండు డ్రాఫ్టు తీసుకుని జతపరచవలయును.

టెండరు నెమ్యాళ్ల బరీదును ప్రాజెక్టు అకవుంట్స్ ఆఫీసరు, మోతుగూడెం (వయా సీలేరు, విశాఖజిల్లా, ఆంధ్రప్రదేశ్) వారి ఆఫీసులో రోజువారీపనులలో చెల్లించి, సదరు రసీదును టెండరు నెమ్యాళ్ల కొరకు దాఖలుచేయు దరఖాస్తుకు జతపరచవలెను.

పై పేర తెలిపిన విధంగా డిమాండు డ్రాఫ్టుగాని బాంక్ రసీదునుగాని

దేశ ప్రజలందరికీ ఆరోగ్య బీమా పథకం

రాష్ట్రపతి వి. వి. గిరి సూచన: ప్రజలకు అనువైన వైద్యవిధానం రూపొందించాలని ఉద్బోధ

బెంగుళూరు, జులై 11 • దిబెడ్‌తోను ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోను అనేక అంశాలలో వున్న కార్యక్రమాల పద్ధతిలో భారత దేశమంతటా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సూచించారు.

వైద్య సహాయానికి సంబంధించిన అన్ని పథకాలలోను సామాన్య మానవుని అవసరాలను దృష్టిలో పెటు కోవాలి. అందరికీ వైద్య సహాయం అందేట్లు చేయడం, అత్యవసర పరిస్థితులలో ఎల్లవేళలా ఏదో రకమైన వైద్య సహాయం అందేట్టు చూడడం మన లక్ష్యం కావాలని రాష్ట్రపతి విక్టోరియా అనుపత్రి పట్టభద్రులకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

భారత ప్రజలకు అనుకూలమైన సమగ్ర వైద్య విధానాన్ని రూపొందించాలని రాష్ట్రపతి సూచించారు. వ్యాధి లేకుండా వుండడమే ఆరోగ్యమని, ఒక వ్యక్తి శారీరక, మానసిక స్థితిని గమనించి చికిత్స చేయడం ద్వారా ఇది సాధ్యమని ఆయన అన్నారు. మన పూర్వీకులు ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రాణ, దీర్ఘజీవన విజ్ఞాన శాస్త్రంగా పేర్కొన్నారని అది వ్యాధి నిరోధనానికి, చికిత్సకు సంబంధించిన వైద్య విధానమని ఆయన అన్నారు.

ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, వ్యాధుల నివారణ, అదుపు విషయంలో భారత దేశం ఇతర దేశాలకంటే ఎంతో వెనుకబడి వున్నదని రాష్ట్రపతి వివరించారు. దేశ ప్రజల ఆరోగ్యానికి ఇంకా చాలా హీన స్థితిలో వున్నదని, వ్యాధులు అధికంగావున్నవని, పారిశుద్ధ్యం విషయంలోను ఇతర వ్యాధి నిరోధక చర్యల విషయంలోను మనం ఇంకా చాలా కృషి చేయవలసి వున్నదని ఆయన చెప్పారు.

మన వైద్య, విజ్ఞాన శాస్త్ర సంస్థలలో ప్రయోజకరమైన పరిశోధన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వవలసి వున్నదని శ్రీ గిరి పేర్కొంటూ, భారతదేశం విలువైన అవుషధులు, ఔషధాలకు ఉపయోగించే మొక్కలకు నిలయమని, వీటిలో పెక్కింటిని ఇంకా కనుగొనవలసి వున్నదని అన్నారు.

ఈ మొక్కలను కనుగొని, తగిన పరిశోధన ద్వారా వీటిని వినియోగించినట్లయితే మంచి ఫలితాలు లభించగలవని ఆయన అన్నారు. దేశీయ పరిశోధనకు మన శాస్త్రజ్ఞులు విదేశాలకు పోకుండా ఇక్కడే వుండి గొప్పగా పాటుపడుతుందని ఆయన చెప్పారు.

అధ్యక్షత వహించిన వైస్‌చాన్సలర్ శ్రీ ధర్మ వీర ప్రసంగిస్తూ, అనువైన వైద్యులు, సిబ్బంది వీరి ప్రజల ప్రయోజనాలకోసం అంకితం కావాలని ఉద్బోధించారు.

పన్నుల సేకరణ

ప్రభుత్వ దుర్వినియోగం

కేంద్ర బడ్జెట్‌పై జరిగిన గోష్ఠిలో సభికుల ఆరోపణ

విజయవాడ, జులై 11: కేంద్ర ప్రభుత్వ బడ్జెటు వల్ల వచ్చే ఆదాయం ప్రజల అభివృద్ధి ప్రయోజనం కోసం వినియోగంకాక అతి విస్తృతమైన ప్రభుత్వ యంత్రాంగ అధికారుల సిబ్బంది ఖర్చులు, వృధా, అవినీతి ఖర్చులక్రింద వినియోగం కావటమే జరుగుతుందని ఇటీవల ఇక్కడ సంఘంమీద ఉద్యోగస్తులమీద కేంద్ర బడ్జెట్టు ప్రభావం అన్న విషయంపై జరిగిన గోష్ఠిలోపాల్గొన్న శ్రీయుతులు డా. టి.వి.ఎస్. చలపతిరావు, ఆర్. వి. రామవరావు, టి. ఎస్. రామారావు స్థూలంగా అంగీకరించారు.

ప్రజలపై అనేకరకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులు వేస్తున్నారు గాని, మంత్రుల జీతాలు ఆడంబరాలు, పర్యటన ఖర్చులు మాత్రం ఏమీ తగ్గటం లేదని, ఒక్కొక్క మంత్రికి సగటున సంవత్సరానికి 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. సుమారు 500 మంత్రులైనా వుంటారు కదా! ఎంత డబ్బు వృధా అవుతున్నదో! అన్నారు.

లయన్సు క్లబ్ ఆధ్వర్యాన హైదరాబాద్ నటరాజులో యీ గోష్ఠి జరిగింది. క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. డా. టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ వేద ప్రజల అభివృద్ధికి, దేశాభివృద్ధికి డబ్బు అవసరం కాబట్టి డబ్బు గల వారి మీద రాబడివన్ను, సంపద పన్ను వంటివి విధించటం అవసరమే అని, డబ్బు వున్నవారు సంతోషంగా ఆటువంటి పన్నులు కట్టాలన్నారు. కాని అందరిని పైసా సంపాదన లేని వారిని కూడా బాధ పెట్టే పన్నులు పరోక్షపు పన్నులు ఎక్సైజు పన్నులు అన్నారు. ఈ పన్నులు విధించటం మాత్రం చాలా దారుణం అన్నారు.

శ్రీ ఆర్. వి. రామవరావు ప్రసంగిస్తూ పన్నులు విధించటంలోను, వసూలు చేయటంలోను లోపాలున్నాయన్నారు. శ్రీ టి. ఎస్. రామారావు యీ పన్నుల విధానం వల్ల ప్రజలు నిరాశ నిస్పృహలలో కృంగి పోతున్నారన్నారు.

—:o:—

తెనాలి రోటరీక్లబ్

కొత్త కార్యవర్గం

తెనాలి, జులై 11: తెనాలి రోటరీ క్లబ్ వరకు డాక్టర్ టి. నమశ్శివయ్య అధ్యక్షులుగాను శ్రీ సూర్యప్రకాశరావు కార్యదర్శిగాను శ్రీ వి. మధుసూదనరావు కోశాధికారిగాను ఎన్నికైనారు. (స్వ. వి.)

కొత్త కాంగ్రెసులోకి కర్రెవు శిక్షణ

ఉపముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 • పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించేవ్యక్తులకు, సంఘంలో వారికి ఎలాంటి స్థానం వుండబోదని, కొత్త కాంగ్రెస్‌లో మాత్రం వారికి స్థానం వుండదని ఉప ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అదిలాబాద్ జిల్లా చిన్నూరులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. అర్జునరావు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసువాదులు ప్రజల చిక్కులను అర్థంచేసుకోవాలని, వాటిని తొలగించే ప్రయత్నం చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని బలహీనవర్గాల విశ్వాసాన్ని చూరగొనాలని కూడా ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. నరసింహారెడ్డి ప్రారంభిలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మసూద్ అహమ్మద్ కార్యదర్శి ఈ సమావేశంలో ప్రసంగించారు.

—:o:—

రక్తదానం

లెప్రసీ సభ్యులకు

డా. రామ్‌నాథ్ విజ్ఞప్తి

గుంటూరు, జులై 11 • సంవత్సరానికి ఒక పర్యాయం తమ జన్మదినంనాడయినా రక్తదానం చేయవలసిందిగా లయన్స్ క్లబ్ సభ్యులకు వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టరు రామ్‌నాథ్ విజ్ఞప్తి చేశారు. అలా రక్తదానం చేసేమానవాళికి సేవ చేయాలన్నారు. స్థానిక లయన్స్ కొత్త కార్యవర్గం శ్రీ జి.సోమశేఖరరావు కార్యదర్శిగాను, శ్రీ జి. రాజన్ కోశాధికారిగాను ఎన్నికయినారు.



గిడ్డలూరు తాలూకా ఉయ్యాలవాడలో జరిగిన భూమిహీనుల సభలో మైనర్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికమీద కూర్చున్నవారిలో ఒంగోలు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి, శాసనసభ్యులు శ్రీ డి. పాండురంగారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రభృతులు వున్నారు.

వేద ధనిక తేడాల రద్దుకు సోషలిజం ఒక్కటే మార్గం

హైదరాబాద్ లోకల్ సోషలిస్టు ఫోరం సభ ప్రారంభిస్తూ పి. సి. సి. అధ్యక్షుని ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : కలవారు, లేనివారి మధ్య వ్యత్యాసాన్ని పూడ్చడానికి సామ్యవాద సమాజ నిర్మాణం తప్ప మరో దేశానికి మార్గాంతరం లేదని, కాంగ్రెసు సోషలిస్టు ఫోరం మొదటి వగద సమావేశం ప్రారంభిస్తూ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి, పేర్కొన్నారు.

ఈ విషయములో పునరాలోచనకు అవకాశం లేదని స్పష్టం చేస్తూ, రాజకీయ స్వాతంత్ర్యం కోసమేగాక, ఆర్థిక రక్తపీడల నుంచి ముక్తికికూడా పోరాడవలసిందని జాతిపిత మహాత్మాగాంధి కోరి ఉన్నారని, ఆయన చెప్పారు.

దోపిడీ వర్గాలు తెచ్చిపెట్టిన అడ్డంకుల వల్ల హెచ్చుగా ప్రగతి సాధ్యం కానందుకు విచారం వ్యక్తం చేస్తూ, వ్యవస్థలోను, సంప్రదాయ బద్ధమైన దృక్పథంలోనుమార్పురాకపోతే సోషలిజం సాధ్యంకాదని ఆయన అన్నారు.

కేవలం బ్యాంకులు, సాధారణభీమాల జాతీయకరణ వల్ల సమస్యలు పరిష్కారం కావని ఆయన పేర్కొన్నారు.

స్వాతంత్ర్యానంతరము దేశంలో ఉత్పత్తి, సంపద పెరిగాయని, కాని వాటి ప్రయోజనం సామాన్య మానవునికి చేరలేదని ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికల సమయములో వాగ్దానం చేయబడిన సోషలిస్టు విధానాల అమలుకు నాయకులపై వత్తిడి తేవలసిందని, ఆయన యువకులను కోరారు.

పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తృతీయ ప్రపంచంలోని భారతదేశానికి రాజకీయ సుస్థిరత్వమే గాక, సువ్యవస్థీకృతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా ఉన్నదని పేర్కొన్నారు. ఈ ఘనత జాతీయ కాంగ్రెసుకే దక్కాలన్నారు.

ముఖ్య అతిథి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ, ప్రధాన కార్యదర్శి శ్రీ రామకిషన్‌సింగ్లా సోషలిస్టు ఫోరం ఏర్పాటుకు దారితీసిన దేశములో ప్రవర్తిల్లుతున్న పరిస్థితులను వివరిస్తూ, కాంగ్రెసుపార్టీ ప్రబోధించిన సోషలిజం ఒక్కటే సరయిన మార్గమని చెప్పారు.

కమ్యూనిస్టులు, వక్రలైట్లలో సహవాసమన్నాలు ప్రబోధించే సోషలిజం ప్రజలకు ఆమోదయోగ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

రాజకీయ పరిస్థితిని, కాంగ్రెసు పార్టీలో చీలికకు ముందు పార్టీలో వైరుధ్యాలను వివరిస్తూ, ఈ చీలిక వల్ల శ్రీమతి గాంధి నాయకత్వంలో జాతీయ కాంగ్రెసుకు కొత్త జీవం లభించిందని ఆయన అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో తన కీలుగొమ్మను ప్రతిష్ఠించి రాష్ట్రపతిభవన్‌ను సిండికేట్ భవన్‌గా మార్చి తద్వారా ఇందిరా ప్రభుత్వాన్ని కూలద్రోయాలని, పార్టీని, పార్లమెంటును లక్షవింధంచుకోవాలని సిండికేట్ కోరిందని ఆయన ఆరోపించారు. స్వార్థపరులు, గుత్త పత్రికలు ఈ కుట్రలో చేతులు కలపడం జరిగిందని కూడా ఆయన ఆరోపించారు.

మారుతున్న అవసరాలకు తగినట్లుగా రాజ్యాంగాన్ని సవరించడం లేదా మార్చడం చేయకపోతే ప్రగతి ఉండదని ఆయన హెచ్చరించారు. ఆస్తికి సంబంధించిన ప్రాథమిక హక్కులు తొలగింపునకుగాక వేదలు, ధనికుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించడం కోసమే రాజ్యాంగ సవరణ కోరడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ అన్ని వర్గాలకు, మతాలకు ప్రాతినిధ్యం వహించాలని ఆయన కోరారు.

రాష్ట్ర సోషలిస్టు ఫోరం కన్వీనర్ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి కూడా ప్రసంగించారు. శ్రీ కె. ఎం. ఖాన్ స్వాగతం పలకగా, శాసనమండలి సభ్యుడు శ్రీ కె. ప్రభాకర రెడ్డి కూడా ప్రసంగించారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ వల్ల సాలీనా రు 36 కోట్లు విదేశ మారక ద్రవ్యం మిగులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదీ, జులై 11: రామగుండం ఎరువుల ఫ్యాక్టరీవల్ల సాలీనా రు. 36 కోట్లు విలువ మేరకు విదేశ మారక ద్రవ్యం పొదుపు కాగలదు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 72 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. దీనిలో సుమారు రు. 20 కోట్లు విలువ మేరకు విదేశ మారక ద్రవ్యం ఉంటుంది. ఏటా ఎరువుల దిగుమతికి ఖర్చు అయ్యే సొమ్ములో రు. 36 కోటు విలువగల విదేశ మారక ద్రవ్యం ఈ ఫ్యాక్టరీ నిర్మాణంవల్ల పొదుపు కాగలదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడే మొదటి ఎరువుల ఫ్యాక్టరీ ఇదే. బొగ్గును వినియోగించే ఎరువుల ఫ్యాక్టరీలు మూడింటిని దేశంలో నెలకొల్పుతారు. దీనిలో ఒకటి కరీంనగర్ జిల్లా రామగుండంలో నెలకొల్పబడుతోంది. తక్కినవి రెండు ఒరిస్సాలోని తాల్చర్ వద్దను. మధ్యప్రదేశ్‌లోని కోర్బాలవద్దను నిర్మిస్తారు.

భారత ఎరువుల సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. కె. ముఖర్జీ ఈ విషయాన్ని నిన్న పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పడించారు. రామగుండం ప్రాజెక్టుకు సింగరేణి బొగ్గు గనులనుంచి, సుమారు 8 లక్షల టన్నుల బొగ్గు మాత్రం అవసరం అవుతుందని, కాని దీనివల్ల ఒక్క గనులలోనే 3500 మందికి ఉద్యోగాలు లభించగలవని, ఇది కాక ఫ్యాక్టరీలో వివిధ విభాగాలలో మరి కొంత మందికి అవకాశం లభించగలదని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా భారత ఎరువుల సంస్థ సొంతానిది, దీనిని పూర్తిగా ఈ సంస్థ యే నిర్వహిస్తుంది. ఫ్యాక్టరీలో నిపుణులుగాను సూపర్వయిజరీ, నిర్మాణ రంగాలలోను దాదాపు వేలమందిని నియమిస్తారు.

ఈ ఫ్యాక్టరీలో ఏడాదికి 2.28 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది. ఇందువల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి 22 లక్షల టన్నులు పెరుగుతుంది. యూరియా ఉత్పత్తికి సాలీనా సదికక్షల బొగ్గు కావాలి. దీనిలో సింగరేణి బొగ్గుగనులనుంచి బదు లక్షల టన్నులు మాత్రం తీసుకుంటారు. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని పూర్తిగా పరిసరంలోని తొమ్మిది జిల్లాలు, కూడా కోస్తా జిల్లాలు వినియోగించుకోగలవని భావిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్వహణకు అవసరమయ్యే 42 మెగావాట్లు విద్యుత్తు రామగుండం థర్మల్ స్టేషన్ నుంచి సరఫరా అవుతుంది. ఈ ఫ్యాక్టరీకి రోజుకు అవసరమయ్యే ఒకటిన్నర కోట్ల గాలము నీటిని పూర్తిగా గోదావరినుంచి తీసుకుంటారు. పోచంపాడు డామ్ మొదటి దశ క్రింద ఈ ప్రాంతంలో అదనంగా ఇరవై లక్షల ఎకరాల భూమిని సాగులోనికి తేవడంతో, ఎరువుల వినియోగం అధికం కాగలదు.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు 900 టన్నుల అమ్మోనియా, 1500 టన్నుల యూరియా ఉత్పత్తి కాగలదు. మనదేశంలో ఇంతవరకు ఇంత పెద్ద ఫ్యాక్టరీని నిర్మించలేదు.

ఈ ఫ్యాక్టరీ సమీపంలో ఒక పట్టణాన్ని కూడా నిర్మిస్తారు.

ఇతర సౌకర్యాలతో పాటు ఈ ఫ్యాక్టరీకి అవసరమైన భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితముగా ఇస్తోంది.

—:o:—

ఉస్మానియా ఉద్యోగుల కోర్కెల మంజూరుకై సి ఫార్సు

యజమాన్యానికి వైస్ ఛాన్సలర్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 • కరువుభత్యం, ఇంటి అద్దె, సరళభత్యం తాత్కాలికంగా పెంచే సమస్యను అర్థిక సంప్రదించి, సిండికేట్ వారికి మంజూరుకోసం సిఫార్సు చేయగలమని ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ, అధ్యాపకులకు రాయబారం వెళ్లిన ప్రతినిధివర్గానికి హామీ నిచ్చారు.

ఉస్మానియా యూనివర్శిటీ నాన్ టీచింగ్ అధికారుల సంఘం తరఫున రాయబారం వెళ్లిన ప్రతినిధివర్గంలో, సంఘ అధ్యక్షులు శ్రీ రహీమ్మద్ ఇబ్రాహిం, కార్యదర్శి శ్రీ సి. యాల్లప్ప ఉన్నారు.

ఉద్యోగుల ఇతర కోర్కెల విషయంలో వైస్ ఛాన్సలర్ సిండికేట్ సభ్యులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటారు. అంబులెన్స్ డాక్టర్ ఎస్. సి. సుబ్బారావు, డాక్టర్ ఎస్. ఎ. సుబ్బర్ శ్రీ పి. రామానుజరావు శ్రీ పి. వి. రాజగోపాల్ ప్రభృతులున్నారు. ఈ సబ్ కమిటీవారు ఉద్యోగుల కోర్కెలను గూర్చి పరిశీలించి, ఆ తరువాత సంఘప్రతినిధులతో చర్చించిన తరువాత, వారి నిర్ణయాలతో వైస్ ఛాన్సలర్‌కోసం, ఆర్థిక సంఘం, సిండికేటువారికి నివేదిస్తారు.

శ్రీ ఇబ్రాహిం శ్రీ యాల్లప్ప ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, కోర్కెల మంజూరువిషయంలో తగిన చర్యలను యూనివర్శిటీవారు తీసుకుంటున్న సమయంలో ఉద్యోగులు వివిధరకాల ఆందోళన చేయబూనడం సరియైన పద్ధతి కాదని, కలుక ఉస్మానియా యూనివర్శిటీ ఎస్. జి. ఇ. సంఘంవారు, ఏ విధమైన ఊరేగింపులలోను పాల్గొనవలదని వారు కోరారు.

పెడ్యూల్డు తెగలు ఇతర వెనుకపడిన కులాల సంక్షేమం

— ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11• పెడ్యూల్డు తెగల జాబితాలో కొన్ని వర్గాలను చేర్చుటకు ఉద్దేశించిన ఒప్పందం తిరిగి తీసుకుని రావటం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నొక్కి చెప్పారు.

ఈ బిల్లు తెచ్చే దారా, సుగాలీలు, ఎరుకులు, బంజారాలు మున్నగు జాతుల వారిని ఆంధ్ర ప్రాంతంలో పెడ్యూల్డు తెగలుగా పరిగణించి తెలంగాణాలో పరిగణించకపోవటం మూలంగా, వారి రక్షణకు అభ్యంతరమూ నిరీ ఆపరోధంగా వుంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి యీ అభిప్రాయాలను "ఆంధ్రప్రదేశ్‌లో, బలహీన వర్గాల సంక్షేమం (పెడ్యూల్డ్ ఆఫ్ ఇండియా సెక్షన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) అనే గ్రంథంలో పేర్కొన్నారు.

వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత, ప్రత్యేకత యివ్వటం రాజ్యాంగం ఆదేశిస్తున్నదని దాని, అది అమలు చేయటకు నడ్డిస్తున్నటికి అంత తేలిక కాదని, ముఖ్యమంత్రి అన్నారు.

వెనుకబడిన తరగతుల కమిషన్‌ను మేము ఏర్పాటు చేశాము. సర్వేనులలో ఆ కమిషన్ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలజాబితాను తయారు చేసింది. సర్వేనులలోను, విద్యాసంస్థలలోను రిజర్వేషనులు గురించి కొన్ని ఉత్తర్వులు జారీ చేశారు. కాని హైకోర్టు యీ ఉత్తర్వులను కొట్టివేసింది.

అయినే, సుప్రీం కోర్టుకు అప్పీలుచేస్తున్నకాని. అసలు ఒక చట్టం రూపొందించటం అనుకునేంత సులభమైనది. వెనుకబడిన వర్గాలవారి ప్రయోజనాలకు చేసేపనిపాట్లు, రాజ్యాంగం ప్రకారం సవాలు చేసేంతటివి లేకుండా చేయటానికి యత్నిస్తారని అని ముఖ్యమంత్రి ఉల్లేఖించారు.

రాష్ట్రంలో గిరిజనులక్షేమానికి ఒక్క సంవత్సరం లోనే ప్రణాళికా కేటాయింపులు 10 రెట్లు, పెంచటం జరిగింది. హరిజన సంక్షేమానికి ప్రణాళికా కేటాయింపు ఒక్క సంవత్సరంలో 5 రెట్లు పెంచటం జరిగింది.

వివిధ వర్గాలకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు వర్తించకపోతే వాటి ప్రయోజనం కేవలం నిష్ఫలంగానే వుంటుంది.

సంవత్సరానికి రు. 1.9 కోట్లు ఖర్చులో వెనుకబడ్డ వర్గాల ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది.

రిజర్వేషన్లు, వ్యవసాయ ఆర్థికసహాయ సంస్థ (రీహ్యాబిలిటేషన్ కార్పొరేషన్) ఎల్. ఐ. సి. జాతీయ బ్యాంకులు తదితర సంస్థల ద్వారా, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి వసతి అందించే విధానం అవసరం. ప్రాధాన్యత రెండు విధాలుగా వుండేది. కేటాయింపులలో రిజర్వేషన్, వడ్డీ రేట్లు స్వల్పంగా వుండటం.

గత రెండు సంవత్సరాలలోను, యీ బలహీన వర్గాల ఉద్ధరణకు కృషి గట్టిగానే జరిగినా సమస్య పరిమాణం ఎంతటిది అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసేదో అందరూ కూడా ఎక్కువ రెట్లు యత్నిస్తే కూడా ఆయన ఆలోచించారు.

కర్నూలు జిల్లాలో ఏడుగురికి మరణశిక్ష

ముగ్గురి హత్యలకు సంబంధించిన కేసులో

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జులై 11• మూడు హత్యలు చేశారన్న ఆరోపణపై ఆదోని తాలూకా కనకరడు గ్రామస్తులు బోయ వెంకటేశ్వర్లు, మరి ఏడుగురికి జిల్లా సెషన్సు జడ్జీ శ్రీ టి. నరసింగరావు మరణశిక్ష విధించారు.

దుబ్బన్న, అతని కుమారులు పెద పుల్లన్న, చిన్నపుల్లన్నలను గ్రామం వెలుపల నిందితులు హత్య కావించారని ప్రాసిక్యూషన్ వారి ఆరోపణ.

—:o:—

నల్గొండలో ట్యూబర్క్యులోసిస్ వార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నల్గొండ, జులై 11• నల్గొండలోని ఆరోగ్య, వైద్య కార్యాలయంలో ట్యూబర్క్యులోసిస్ వార్డుకు జిల్లా కలెక్టరు శ్రీ కె. విజయ్ ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎం. శివరామరెడ్డి జిల్లా డిప్యూటీ ఆరోగ్య అధికారి డాక్టర్ సి. మోహనరెడ్డిలు వెంటరాగా ఆవరేషన్ థియేటర్‌ను దర్శించారు.

నల్గొండ జిల్లా కుటుంబ నియంత్రణ విభాగం సంచారక శస్త్ర చికిత్స విభాగంవారు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు.

బర్మా విప్లవ మండలికి పాక్ సంఘీభావ సంఘం

—30 మంది సభ్యుల ఏర్పాటు

మొరాకోలో సైనిక తిరుగుబాటు విఫలం

1 న జేబీ త [illegible]

ధాని పరిసర ప్రాంతాలను స్వాధీనపరుచుకున్నారు.

ప్రజా విప్లవ సైన్యం అన్ని రాష్ట్రాలలోను అధికారాన్ని హస్తగతం చేసుకున్నదని సైనిక దళాల రేడియో ప్రకటించింది.

రాజు హసన్ బ్రతికే వున్నారని, అధికారంలోనే వున్నారని ఫ్రెంచి రాయబారి చెప్పారు.

సైనిక విప్లవ సమితి ప్రకటన

సైనిక విప్లవ సమితి ఒక ప్రకటనలో క్రింది విధంగా తెలియజేసింది:

"ప్రజలకోసం విప్లవం ప్రారంభమైంది. రాచరిక ప్రభుత్వం కూలద్రోయబడింది. శ్రామిక ప్రజలకు మాతృ శకం ప్రారంభమైంది. మొరాకోలోని అన్ని నగరాలలోను సైనిక దళాల అధికారం స్వీకరించాయి.

కర్నల్ అబ్దాజ నాయకత్వాన ఈ తిరుగుబాటు జరిగింది.

రాజ ప్రసాదంలో దాదాపు 30 మంది మరణించారు. వీరిలో విమాన ఉపాధ్యక్షుడు జనరల్ ద్రిస్ మిషి, టూరిజం శాఖ మంత్రి మహమ్మద్‌ఎల్ జారక్, వాజీ రక్షణ మంత్రి మార్షల్ మహమ్మద్ బాహ్ బాని బెల్జియం రాయబారి మార్షెల్ డుమెట్, రాజు హసన్ ఆంతరంగిక వైద్యులు ముగ్గురు వాజీ ఆరోగ్య శాఖ మంత్రి, రాజు అంగరక్షణ దళం కమాండరు, రాబాట్ విశ్వవిద్యాలయం అధిపతి మరణించారు.

గాయపడిన వారిలో రాజు సోదరుడు మవులీ అబ్దల్లా, న్యాయ శాఖ మంత్రి హామద్‌బెన్ బాచ్టా, సమాచార శాఖ మంత్రి అహమ్మద్ సఫీ, పంచ రాయబారి జోసెఫ్ క్వాకుబసిపో, విదేశాంగశాఖ ఉప మంత్రి మహమ్మద్ బెన్ ఆలెమ్, బెల్జియన్ రాయబారి పాలుడు తిరుగుబాటులో వున్నారు.

మొరాకోలోని ప్రధాన నగరమైన కాసాబ్లాంకాలో పోరాటం జరిగినట్లు వార్తలు రాలేదు.

దేశంలోని అన్ని విమానాశ్రయాలు మూసివేయబడినవి.

రాజప్రాసాదంలో తిరుగుబాటు దళాలు చెందినగాలి గుమ్మటం దళాలు దిగి కాల్పులు జరిపాయి. ప్రసాదం వెలుపల రెండు గంటల సేపు భీషణంగా పోరాటం జరిగింది. తొలుత తిరుగుబాటు నాయకులు రాజప్రసాదానికి వెళ్లి అన్ని రహదారులను టాంకు దళాలతో మూసివేశారు.

తిరుగుబాటు దళాలు రాబాట్‌లోని రాజ భవనాన్ని చుట్టుముట్టాయి. రాజు హసన్ గాయపడలేదని, ఆయన సోదరుడు మాత్రం గాయపడ్డాడని ప్రత్యక్ష సాక్షి తెలిపారు.

పత్రికా విలేఖరులు రోడ్ల మీద కనిపించరాదని తిరుగుబాటుదారులు ఆదేశించారు.

రాజు మరణించలేదని, కాని అధికారాన్ని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకున్నవని రాబాట్ రేడియో ప్రకటించింది.

రాజ ప్రాసాదంలో ప్రవేశించిన తిరుగుబాటు దళాలపై సైనికులు మంత్రులను అధికారులను, దవ్వుత్య ప్రతినిధులను తుపాకులు గురిపెట్టి, చూపి ఒక మూలకు తీసుకవెళ్లి సైనిక శకటాలలో ఎక్కించి రాబాట్ కచ్చ తీసుకు వెళ్లారు. ప్రతిఘటించినవారిని కాల్చేశారు.

లిబియా ప్రకటన

జెరూట్, జులై 11 • లిబియాలో సైనిక దళాలు అధికారం చేయబడినవి. మొరాకో భద్రతకు ముప్పు వాటిల్లే పక్షంలో మొరాకో ప్రజల తరపున తమ సైన్యాలు పోరాడతాయని లిబియా విప్లవ సమితి నిన్న ట్రిపోలి రేడియో ద్వారా ప్రకటించింది.

మొరాకోలో వున్న ఇతర దేశాల సైనిక దళాలుగాని (అమెరికా), మరే ఇతర దేశంగాని మొరాకో ప్రజలపై దాడిచేస్తే తాము చూస్తూ ఊరుకోమని లిబియా హెచ్చరించింది.

నిన్నటి మొరాకోలో భుజం కలిపి తమ దళాలు పోరాడగలవని, విప్లవ ప్రతీ ఘాతశక్తులను అణచివేయగలమని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

హసన్‌రాజు 1929 జులై 9న జన్మించారు. ఫ్రాన్స్‌లో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1957లో యువరాజు అయ్యారు.

అంతకుముందు మొరాకో సైనిక దళ ప్రధానాధికారి హామాలో మొరాకోలోని ఫ్రెంచి సేనల ఉపసంహరణ గురించి 1956 ఏప్రిల్‌లో సంతకాలు జరిపారు.

1961 ఫిబ్రవరి 26న ఆయన మొరాకో రాజుగా పట్టాభిషిక్తులయ్యారు. ఆయన తండ్రి మహమ్మద్ V రాజు సమాధానం తరం ఈ పట్టాభిషేకం జరిగింది. హసన్ రాజు వంశమైన అల్వాయిట్ రాజవంశం 17వ శతాబ్దంనుంచి కూడా మొరాకోను పరిపాలిస్తోంది.

చేయవలసినంత చెప్పాడు. ఏదో తాత్కాలికంగా కేటాయింపులతో పథకాలు వేసే రోజు పోయినట్టే. ఇక ముందు నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని దాని పరిమితి విధించి వ్యాక్రమాలతో ఎదగాలి మొరాకోనని పుంటుంది. ఇందుకు అర్థిక సహకారం మంచిగానే నిర్ధారించటం జరిగాని. అందుకని మొత్తం సాంఘిక సంక్షేమం మానవ్య అంతటి గురించి తిరిగి పరిచయం చేసుకోవటం అవసరం. దానికి ఇదే తగిన సమయం. ఇంత కంటే అనువైన సమయం వుండదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఇండ్ల స్థలం అమ్మకం

దక్షిణమధ్య రైల్వే, కార్యాలయంలో పనిచేస్తూ, ముంబయిలో భారీగానూ, మద్రాసు పట్టణం 2½ గ్రౌండ్ల గల ఇండ్లస్థలాలు విక్రయించుకోనుటకు సిద్ధమున్నారు. వివరములకు ఫోన్: 85159. 3—వి.నాంటిక్ రోడ్, మద్రాసు—8నుండి తెలుగులోగాగోరదగినది.

RAJASTHAN STATE LOTTERIES

రాజస్థాన్ రాష్ట్ర లాటరీలు

డ

ముజీబ్ ప్రధాన సలహాదారుతో డా. కిసింగర్ అత్యంత రహస్య చర్చలు

కరాచీలో దౌత్య వర్గాల వెల్లడి: తూర్పు బెంగాల్‌లో రాజకీయ పరిష్కారానికి తీవ్రమైన కృషి ప్రారంభమైన సూచన

కరాచీ, జులై 11 :

తూర్పుబెంగాల్ అవామీలీగ్ ప్రముఖ నాయకుడైన డా. కమాల్ హుస్సేన్‌తో నిన్న అమెరికా అధ్యక్షుని భద్రతా విషయాల సలహాదారు డా. కిసింగర్ అత్యంత రహస్య సమాలోచనలు జరిపినట్లు విదేశీ దౌత్యవర్గాలవారు వెల్లడించారు.

అయితే ఈ వార్త ధ్రువీకరింపబడలేదు. ఇదే నిజమైతే తూర్పు బెంగాల్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనటానికి అత్యంత తీవ్రమైన కృషి ప్రారంభమైనట్లు అనుకోవచ్చు.

షేక్ ముజిబుర్ రెహమాన్‌కు రాజ్యాంగ, విదేశీ వ్యవహారాల సలహాదారుగా ఉన్న డాక్టర్ హుస్సేన్ గత మార్చిలో పాక్ సైన్యం నుంచి తప్పించుకొన్నట్లు, అయితే ఆ తరువాత తనకు తానుగా లొంగిపోయినట్లు వార్తలు వచ్చాయి. అటుపిమ్మట ఆయనను గురించిన వార్తలు ఏవీ రాలేదు. ఆయన గృహ నిర్బంధంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

రావల్పిండి ఉత్తరాన 100 కిలోమీటర్ల దూరంలోగల నతియాగలి కొండ ప్రాంతానికి డాక్టర్ హుస్సేన్ నిన్న తీసుకుకొనిపోబడినట్లు తెలుస్తున్నది. నతియాగలి లోనే మొన్నటినుండి శ్రీ కిసింగర్ అస్వస్థులుగా ఉన్నట్లు ప్రకటన వెలువడింది. ఆ అస్వస్థత కారణంగా శ్రీ కిసింగర్ తన పారిస్ ప్రయాణాన్ని 24 గంటలు వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు.

శ్రీ కిసింగర్, డాక్టర్ హుస్సేన్ చర్చల గురించి అమెరికా దౌత్య వర్గాలకు ఏమీ తెలియదు. అయితే తూర్పు బెంగాలులో రాజకీయ పరిష్కారానికి అవామీలీగ్ ప్రధాన పాత్ర వహించక తప్పదన్న భావం ఇక్కడ ప్రబలమవుతోంది.

షేక్ ముజిబుర్‌నుకూడా నతియాగలికి తీసుకువెళ్లినట్లు వెలువడిన వదంతులను దౌత్య వర్గాలవారు తోసిపేశారు.

భుటో, వెళ్ళిన వారు

పెషావర్, జులై 11 : తూర్పుబెంగాలులో రాజకీయ పరిష్కారం కనుగొని తీరాలనీ, రద్దయిన శాసనసభకు మెజారిటీపార్టీగా ఎన్నికైన అవామీలీగ్ ప్రముఖపాత్ర వహించాలనీ పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు జుల్ఫికార్ అలీ భుటో పేర్కొన్నారు.

ప్రకటనను నిన్న బి. బి. సి. ప్రసారం చేసింది.

తూర్పుపాక్‌లో భీతావహం

ప్రపంచ బ్యాంకు వెల్లడి:

డైరెక్టర్లకు వివేదిక అందజేత

వాషింగ్టన్, జులై 11 : తూర్పుబెంగాలులో భయోత్పాతం, ఆర్థిక సంక్షోభం, పరిస్థితులు నెలకొని ఉన్నాయని కాటకం సంభవించే పరిస్థితులుకూడా ఏర్పడ్డాయని పేర్కొంటూ ప్రపంచ బ్యాంకు బృందం తయారుచేసిన వివేదిక ప్రతులను గత రాత్రి బ్యాంకు డైరెక్టర్లకు అందజేశారని నిన్నఇక్కడ అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

ప్రపంచబ్యాంకు బృందం నివేదికను రాజకీయ కారణాల దృష్ట్యా వెలుగులోకి రానీయకుండా చేశారని ఆరోపిస్తూ పత్రికలలో వార్తవడనున్నదని తెలిసిన తరువాతనే నివేదిక ప్రతులను పంపిణీ చేయడం జరిగిందని బ్యాంకు ప్రతినిధి ధ్రువీకరించారు.

బ్యాంకు బృందం అభిప్రాయాలను జూన్ 21న పారిస్‌లో సమావేశమైన పాకిస్తానీ సహాయ దేశాలకు, గత మంగళవారంనాడు బ్యాంకు కార్యనిర్వాహక డైరెక్టర్లకు తెలియచేశామని ఆయన చెప్పారు.

కృష్ణ కాల్వ, పెద వడ్లపూడి జంట రైలు మార్గంలో రాకపోకలు

విజయవాడ, జులై 11 : కృష్ణకాలువ, పెదవడ్లపూడి స్టేషన్‌ల మధ్య ఏడు కిలోమీటర్లు పొడుగునా నిర్మించిన రెండవ రైలు మార్గానికి గూడ్సు రాకపోకలకుగాను నిన్న ప్రారంభోత్సవము జరిగింది.

దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. శ్రీధరావ్ ఈ ప్రారంభోత్సవము జరిపారు.

కృష్ణకాలువ, చుండూరు స్టేషన్ల మధ్య రెండవ రైలుమార్గం నిర్మాణం పథకంలో మొదటి దశగా పెదవడ్లపూడి వరకు జంట మార్గం నిర్మాణం జరిగింది. కృష్ణకాలువ, చుండూరుల మధ్య ఫుటిపివరకు ఒక రైలు మార్గమే ఉండేది. 2.30 లక్షల రూపాయల ఖర్చుతో ఈ జంట రైలుమార్గం నిర్మాణాన్ని 1970 ఫిబ్రవరిలో ప్రారంభించారు. పెదవడ్లపూడి, చుండూరుల మధ్య వంతెనల నిర్మాణం పూర్తి కావస్తోంది. ఆ రెండు స్టేషన్ల మధ్య జంట రైలుమార్గం నిర్మాణం దశలవారీగా చేజట్టబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ వై. కృష్ణమూర్తి, డివిజనల్ ఇంజనీర్ శ్రీ వి. సూర్యనారాయణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఆర్. హెచ్. పోదాంత్‌పారి బృందం చేసిన సేవలను డివిజనల్ సూపరింటెండెంట్ ప్రశంసించారు. ప్రశంసనీయంగా పనిచేసినవారికి లోక్కపు బహుమతులను కూడా పంచిపెట్టారు.

బంగ్లా సమస్యపై పాక్‌తో యుద్ధం వస్తే రావచ్చు

— మొరార్జీ ప్రకటన

బరోడా, జులై 11 : బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చే అవకాశాలు లేకపోలేదని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యవలన దేశంలో తీవ్ర పరిస్థితి ఏర్పడింది. ఏప్రిల్ మొదటివారంలోనే గనుక పరిస్థితి ఇలా తీసుకొని వుంటే ఈ తీవ్ర పరిస్థితి తలెత్తకుండా వుండేది. భారత దేశమే బంగ్లాదేశ్‌ను గుర్తించలేకపోతే ఇతర దేశాలు ఏలా గుర్తిస్తాయి అని శ్రీ దేశాయ్ అన్నారు.

మీరు ఏదన్నా పరిష్కారమార్గం సూచిస్తారా అని ఒక విలేఖరి అడుగగా ఈ అంశంపై తాము గబరా అయ్యే ఇవ్వవద్దు అని ఆయితే ఎవరూ తమను గబరా అడగలేదనీ, దేశ శ్రేయస్సు దృష్ట్యా అవసరమైతే తగు సమయంలో తాము ఒక సలహా ప్రభుత్వానికి యివ్వగలమని శ్రీ దేశాయ్ వివరించారు.

రాజమండ్రి స్త్రీల కళాశాలకు ధనసహాయం

సన్మాన సంఘం నిర్ణయం

రాజమండ్రి, జులై 11: 1965 సంవత్సరం డిశంబరు 12వ తేదీని, ఆనాటి భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజమండ్రికి విచ్చేసిన సందర్భములో యేర్పడిన సన్మాన సంఘము యొక్క సర్వసభ్య సమావేశము, శ్రీ విక్రమహాలులో సంఘాధ్యక్షులూ జిల్లాపరిషత్తు చైర్మెనూ అయిన శ్రీ బలుసు ప్రభాకర సుబ్బకృష్ణ సత్యనారాయణరావు అధ్యక్షతను జరిగింది.

ఆడిటు నేయబడిన ఆదాయ, వ్యయ లెక్కల స్టేటుమెంటూ— కార్యదర్శి నివేదిక కార్యదర్శి శ్రీ శ్రీరాకూటపు సత్యానందం చదివి వినిపించారు. అందులో రక్షణ నిధికి ప్రధాని లాల్‌బహదూర్‌కు రు. 4,20,000 లు చెక్కు రూపంగా ఆ రోజుననే సమర్పించబడిందనీ, దరిమిలా వచ్చిన వసూళ్లనుంచి మరల రు. 5400 లు ఆ నిధికి పంపించబడిందనీ, ఇంకా కొన్ని రశీదు పుస్తకాల వసూళ్లు ఆలస్యంగా చేరినందున ఆ బాపతు ఈనాడు రు. 8900 లు స్టేట్ బ్యాంకులో నిల్వ ఉన్నదని తెలిపారు.

ఆడిటు నివేదికలో శంఖవరం సమితి నుంచి వసూలయినదని తెలుపబడ్డ సొమ్ములు గాని రశీదు పుస్తకాలుగాని అధ్యక్షులకు చేరలేదనీ అడొక రు. 1000 అప్పుడని, అట్లే సామర్లకోట సమితివారు వసూలు చేస్తామని వ్రాసిన నివేదికలో సగము సొమ్ము మాత్రమే జమచేశారనీ, పాతగన్నవరం సమితి వారు రశీదు పుస్తకాలు తిరిగి పంపలేదు, సొమ్ము పంపలేదు. అప్పు విషయములు కూడా చదివారు.

ఆడిటు రిపోర్టు— జమాఖర్చుల లెక్కలు కార్యదర్శి నివేదిక తెలుపబడిన విధంగా ఆమోదించాలని శ్రీ మంచిరాజు చంద్రశేఖరం ప్రతిపాదించగా, శ్రీ వడ్డీ ముత్యాలరావు బలపరిచారు. ఏకగ్రీవముగా ఆమోదించారు.

హరిజనులు, గిరిజనులతోపాటు నారుకడిన వర్గాలవారికి కూడా గృహనిర్మాణ కలుపజేయడానికి ప్రభుత్వం సొసైటీలు నెలకొల్పు గృహ కార్పొరేషన్ తోడ్పడాలనియతీర్మానించాలని కోరారు.

7, 10 తరగతులలో మినహా ఇతర తరగతులకు పరీక్షలు రద్దు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల విద్యా ప్రమాణాలు సరిగా తగ్గిపోగలవని ఒక తీర్మానంలో పొందుపరించారు.

కేంద్రం రాష్ట్రంలో మొదలబడిన తరగతులకు విద్య, ఉద్యోగ సౌకర్యములు కల్పించడానికి రాజ్యాంగాన్ని తగు విధంగా సవరించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

2.00 నిం 2.30 గాత్రం 3.24 వాద్య సంగీతం.

సా. 5.00 ఎం. ఎస్. రమాదేవి : గాత్రం 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.15 గాత్రం 9.15 గాత్రం 11.50 జనగణమన.

ఆకాశవాణి

మంగళవారం, జులై 13

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తోత్రమాల 7.15 అమ్మల సత్యవతి : వయోలిన్ 7.45 భగవద్గీత తాత్పర్యం 9.30 విజయవాడ వార్త.

మ. 11.45 పాటలకు 12.05 చిత్రగీతం 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రగానం.

సా. 5.30 కైమ్‌బాసేన్: సారంగి 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.30 అమ్మల సత్యవతి : వయోలిన్ 8.00 కవితల పత్రం 8.45 నీరూ కోరిన పాటలు 9.15 విజయవాడ వార్త 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

(217.4 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 పాటలు 7.15 యువవాణి మ. 2.00 సారంగి 2.20 సారంగి.

సా. 5.30 యువవాణి 8.15 రాధాకృష్ణ తత్వ 8.30 సుగం సంగీత్ 9.00 ఫిల్మిగానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఏకాశపటం :322.6 మీటర్లు

ఉ. 6.00 నుండి 9.00 వరకు

మ. 11.45 నుండి 2.00 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి కరుణి 6.45 సూక్తిముక్తావళి 7.15 లయ విన్యాసం 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ 8.30 నేడుల సుబ్బలక్ష్మి : వయోలిన్.

మ. 11.45 ఉప్పుపాటలకు 12.05 చిత్రపరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 పడేపంటల

సా. 5.30 నేడుల సుబ్బలక్ష్మి : వయోలిన్ 5.50 స్థానిక ప్రకటనలు 6.05 సాంతేయ సూక్తులు 6.15 పురాణ కాలక్షేపం 6.30 అన్నమయ్య 7.15 పంటసీమలు 7.45 భగవద్గీత 9.15 శ్రీరంగం గోపాలరత్నం : గాత్రం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(4167 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 7.00 సంగీతాన్నుపం 8.15 అరాభవాణి వాద్యగోష్ఠి 8.45 చిత్రగానం 9.15 పిల్లలపై.

మ. 11.40 ఆంగ్ల పాటం 12.00 నిం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

నిర్బంధంగా డబ్బు వసూళ్లు

గుంటూరు జిల్లా సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 11 : పైకోర్టు ఉత్తర్వు ఇచ్చినప్పటికీ కొందరు రైతులనుండి నిర్బంధంగా డ్రైనేజి సెస్సు వసూలు చేయడం అనుచితమనీ, ఆ వసూళ్లు నిలుపదల చేయాలనీ కోరుతూ గుంటూరు జిల్లా సంస్థా కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది. ఈ నెల 3 వ తేదీన జరిగిన ఈ సమావేశానికి శ్రీ కంబాల రాయుడు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. ఎ. దేవవరావు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, శాసనసభా నాయకుడు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు.

హరిజనులు, గిరిజనులతోపాటు నారుకడిన వర్గాలవారికి కూడా గృహనిర్మాణ కలుపజేయడానికి ప్రభుత్వం సొసైటీలు నెలకొల్పు గృహ కార్పొరేషన్ తోడ్పడాలనియతీర్మానించాలని కోరారు.

7, 10 తరగతులలో మినహా ఇతర తరగతులకు పరీక్షలు రద్దు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల విద్యా ప్రమాణాలు సరిగా తగ్గిపోగలవని ఒక తీర్మానంలో పొందుపరించారు.

కేంద్రం రాష్ట్రంలో మొదలబడిన తరగతులకు విద్య, ఉద్యోగ సౌకర్యములు కల్పించడానికి రాజ్యాంగాన్ని తగు విధంగా సవరించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

హిందూ దేవాలయాల నిధుల వినియోగం

మత కార్యాల కోసమే జరగ లని ఒరిస్సా ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : దేవస్థానం నిధులను మతసంబంధమైన కార్యాలకు కాక వేరే కార్యక్రమాలకు ఉపయోగించకూడదని తాను, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దేవాలయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజుతో చర్చించినట్లు నిన్న ఒరిసా ముఖ్యమంత్రి శ్రీ బిశ్వనాథ్‌దాస్ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

దేవాలయ ఆదాయాలను మతసంబంధమైన కార్యాలకు సాంస్కృతిక భాషాభివృద్ధి విద్యాభివృద్ధికి వేద ప్రచారానికి మాత్రమే ఉపయోగించాలని తాను ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశానని కూడా అన్నారు.

క్రైస్తవులుగాని, మహమ్మదీయులుగాని చర్చీలు, మసీదులనాద వచ్చే ఆదాయాన్ని మతసంబంధమైన కార్యక్రమాలకుకాక, వేరు కార్యక్రమాలకు వినియోగించరని, అయితే హిందూ దేవాలయాల ఆదాయాలను మతేతరమైన కార్యక్రమాలకు నియోగిస్తున్నారని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తన పర్యటన సఫలీకృతమైనదని, ఇటీవల ఆంధ్ర శాసనసభ ఆమోదించిన భాషా చట్టం ప్రశంసించదగినదని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరం బ్రహ్మాండంగా పెరిగిపోయిందని తాను 33 సంవత్సరాల క్రితం భాగ్యనగరాన్ని దర్శించినప్పుడు ఇప్పుడు పోలికలు లేవని ఆయన అన్నారు.

పాక్‌కు అమెరికా సహాయం గదు

సెనెట్‌లో రిపబ్లికన్ పార్టీ తీర్మానం

వాషింగ్టన్, జులై 11 : అమెరికా కాంగ్రెసు ఎంత ఒత్తిడి తీసుకువచ్చినప్పటికీ పాకిస్తానుకు నిక్సన్ ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయంలో కోత ఉండదని తాము అనుకుంటున్నట్లు సెనెట్‌లో రిపబ్లిక్‌పార్టీ నాయకుడు హ్యూస్కాట్ మొన్న అన్నారు.

ఆయన విలేఖరులతో ప్రసంగిస్తూ అమెరికా ప్రభుత్వం తన ఆర్థిక సహాయాన్ని తగ్గించుకొనాలని యోచిస్తున్నట్లుగా తాము అనుకోవటంలేదని కూడా పేర్కొన్నారు.

తూర్పుబెంగాలులో అంతర్జాతీయ సహాయ కార్యక్రమాలు అమలు జరిగేవరకు, తూర్పు బెంగాల్ శరణార్థులకు పునరావాసం కలుగజేసేవరకు పాకిస్తానుకు ఎటువంటి ఆర్థిక సైనిక సహాయం జరుపరాదంటూ శ్రీ స్కాట్, మరో 23 మంది కలసి ప్రతిపాదించిన తీర్మానం ఇప్పుడు విదేశ సంబంధాల ఉపసంఘం పరిశీలనలో ఉన్నది.

తూర్పుగోదావరిలో కుటుంబనియంత్రణ

15163 స్టెరిలైజేషన్లు

ఒంగోలు, జులై 11: తూర్పు గోదావరి జిల్లాలో 1970—71 లో మొత్తము 15663 స్టెరిలైజేషన్‌లు చేశారు. వాటిలో 8626 ట్యూబెక్టమీలు, 7037 వాసెక్టమీలు చేశారు. ఊబలంక ప్రాథమిక ఆరోగ్యము కేంద్రంలోనే 641 స్టెరిలైజేషన్ చికిత్సలు చేశారు. నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 59,700 లు నిరోధాలు పంపిణీ చేశారు. ఈ వివరాలను జిల్లా వైద్య అధికారి తెలియజేశారు.

అధిష్టానవర్గం నుండి ఎట్టి ఆదేశం లేదు

కేరళ పి. ఎస్. పి. నాయకుల ప్రకటన

కొచ్చిన్, జులై 11 : జులై 21వ తేదీ నల్లి కేరళ మంత్రివర్గమునుండి తమను తొలగించవలసిందిగా ఆదేశిస్తూ కేరళ పి. ఎస్. పి. కి పార్టీ అధిష్టానవర్గం నుండి ఇంతవరకు ఎటువంటి లేఖ అందలేదనీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నిన్న అన్నారు.

కేరళ మంత్రివర్గంలో కొత్త కాంగ్రెస్ చేరిక

ముఖ్యమంత్రి ఆహ్వానానికి కె. పి. సి. సి. సమ్మతి: శాఖల కేటాయింపుపై చర్చలు

కొచ్చిన్, జులై 11 :

కేరళ యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో చేరవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అందజేసిన ఆహ్వానాన్ని కొత్త కాంగ్రెస నిన్న అంగీకరించింది.

మంత్రివర్గంలో చేరవలసిందిగా నిన్న సమన్వయసంఘం సమావేశంలో ఫ్రంట్ నాయకుడు ముఖ్యమంత్రి అయిన శ్రీఅచ్యుతమీనన్ కొత్త కాంగ్రెసు పార్టీని కోరారు. ఇంతవరకు మంత్రివర్గంలో చేరకుండానే ఫ్రంట్ మంత్రివర్గాన్ని కొత్తకాంగ్రెసు బలపరుస్తూ వచ్చింది.

కొత్త కాంగ్రెసు పార్టీ ఈ ఆహ్వానాన్ని ఆమోదించిన తరువాత సమన్వయ సంఘ సమావేశంలో మరి కొంత చర్చ జరిగింది.

మంత్రిత్వ శాఖలు పునర్విభజనతో సహా ఈవిషయంలో అన్ని అంశాలపై ముఖ్యమంత్రి తమ పార్టీతో చర్చలు జరుపగలరని కేరళ కొత్త కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి సమన్వయ సంఘం సమావేశ కర్త అయిన శ్రీ ఎ. కె. ఆంతోనీ సమావేశం తరువాత విలేఖరులకు తెలియజేశారు.

కొత్త కాంగ్రెసు పార్టీని మంత్రివర్గంలోకి ఆహ్వానించటానికి సమన్వయ సంఘం సభ్యత్వం గలిగిన సి. పి. ఐ. ముస్లిం లీగు, ఆర్. ఎస్. పి, పి. ఎస్. పి. లు నిన్న ముఖ్యమంత్రికి అధికారం యిచ్చాయి.

సమావేశం తరువాత ముఖ్యమంత్రి శ్రీ మీనన్ విలేఖరులతో ప్రసంగిస్తూ మంత్రివర్గం విస్తరణ, శాఖల కేటాయింపుతో సహా అన్నివిషయాలను గురించి తాము కొత్త కాంగ్రెసుతో చర్చలు జరుపగలమని అన్నారు. యునైటెడ్ ఫ్రంటు మంత్రివర్గం సుస్థిరంగా వున్నదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

కేరళ కొత్త కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ విలేఖరులతో ప్రసంగిస్తూ తాము పార్టీ అధిష్టానవర్గంతో చర్చలు జరుపగలమని అన్నారు. కేంద్ర పార్లమెంటరీ బోర్డుతో చర్చల తరువాత తమ పార్టీ ఆవసరమైన నిర్ణయాలు చేయగలదని అన్నారు. అవసరమైతే తాము ఢిల్లీకి వెళ్లగలమని గూడా ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రమంత్రివర్గం ఎప్పుడు విస్తరింపబడుతుందోతాముచెప్పజాలమనీ, సోమవారం నుండి శాసన సభ బడ్జెటు సమావేశాలు జరుగనున్నందున తామంతా శాసనసభ పనిలో తమమునకలై వుండగలమనీ ఆయన అన్నారు.

నిన్న సమన్వయ సంఘం సమావేశంలో మంత్రివర్గంలో పి. ఎస్. పి. కొనసాగటంపై చర్చ జరుగలేదు.

రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ గోపాలపిళ్లై(ఎం. ఎల్. ఎ.) నిన్న విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ తమ పార్టీ ఎట్టి పరిస్థితులలోనైనా మంత్రివర్గంలో వుండి తీరుతుందని పునరుద్ఘాటించారు.

తెనాలి హరిజన కాలనీ ఆడిటోరియం

మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిచే ప్రారంభోత్సవం

తెనాలి, జులై 21: తెనాలిమారిసుపేటలో శ్రీ కొల్లా కాశీ విశ్వనాథం పంతులుచేనిర్మించబడిన శ్రద్ధానందహరిజన కాలనీలో రు. 30 వేలతో నిర్మించిన నాన్నగారి ఆడిటోరియం భవనానికి ఆర్థికశాఖా మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రారంభోత్సవము చేశారు. మంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు కాలనీకి మంచినీటి సరఫరా పథకం ప్రారంభించారు. ఈ సందర్భములో జరిగిన సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ కె. ధర్మకుమార్ స్వాగతం చెప్పారు. హరిజన కాలనీ వ్యవస్థాపకురాలు శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మ సభాధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు మంత్రులు శ్రీ విజయభాస్కరరెడ్డి శ్రీ భగవంతరావుకు సన్మాన పత్రాలు నూతన వస్త్రాలు సమర్పించారు.

శ్రీ కొల్లా కాశీ విశ్వనాథం సేకరించిన నిధినుండి ఉత్తమశ్రేణికి చెందిన విద్యార్థినులకు 50 లు బహూకరించారు. మునిసిపల్ చైర్మెన్ శ్రీ బండ్ల పుల్లయ్య కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీమతి కొల్లా తాయారమ్మ వందనసమర్పణ చేశారు. మంత్రులకు పురస్థానిక శైన్సు క్లబ్బు సభలో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ మేకా సుబ్బారావు నివేదికను చదివారు. 71—72 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంత్రులు శ్రీ విజయభాస్కరరెడ్డి శ్రీ ఆనగాని భగవంతరావు ప్రభృతులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు లయన్సు క్లబ్ ద్వారా చేయుచున్న సేవను ప్రశంసించారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళ రెడ్డి లయన్సు క్లబ్ సంచికను ఆవిష్కరించారు. క్లబ్బు వ్యవస్థాపకులు స్వర్గీయ ఆవుల గోపాలకృష్ణమూర్తి పేరులో యీనాటి విద్యార్థిలో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థికి బంగారు పతకమును బహూకరించుటకు నిధిని ఏర్పరచారు. (వ్య. వి.)

సత్తెనపల్లిలో పొగాకు రైతుల, క్యూరర్ల సహకార సంఘం

సత్తెనపల్లి, జులై 11: సత్తెనపల్లి తాలూకా కార్యాలయం ఆవరణలో శ్రీ గణపా రామస్వామిరెడ్డి ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం సత్తెనపల్లిలో గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ శాఖకు ప్రారంభోత్సవము చేశారు. పొగాకు ఉత్పత్తి విరివిగా చేయుచు యువని, అందుకు సరియైన ఎరువులు సప్లయి చేయడానికి సంఘం ప్రారంభమైనదని అన్నారు. ఎరువులలో కల్తి కలిపి అమ్మకము జరుగుచున్నదనియు, ఇలా మోసము చేసే వ్యాపారస్తులవిూద కఠిన చర్య తీసుకోవలసి వస్తుందని అన్నారు. ఎగుమతి పూర్తిగా అయ్యేటట్లు కేంద్రప్రభుత్వము ద్వారా ఘట్టి ప్రయత్నము చేయాలన్నారు. శ్రీ ఆనంద కవి సభలో సన్మాన పత్రము చదివి సమర్పించారు. శ్రీ వానిలాంగోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. ప్రసంగిస్తూ, భారతదేశంలో పొగాకు వ్యాపారమువల్ల 100 కోట్ల రూపాయలు ఎక్సయిజు డ్యూటీ లభిస్తుందనియు, ఇందులో గుంటూరుజిల్లా అగ్రస్థానము వహించినదన్నారు. సత్తెనపల్లి తాలూకారైతులు ఆర్థికంగా బాగా దెబ్బతిన్నారన్నారు. బ్యాంకులకు, వ్యాపారస్తులకు అన్ని రకాలుగా అప్పుల పాలైనారని వివరించారు. కలెక్టరు రైతుల అప్పుల విషయము మాట్లాడుతూ, పెద్ద పెద్ద రైతులు అప్పులు పూర్తిగా చెల్లించే ఎడల, సన్నకారు రైతులు, కొద్దిగా చెల్లించే ఎడల, సన్నకారు రైతులకు అట్టే బాధ ఉండదన్నారు.

కలెక్టరు పి. ఎ. శ్రీ నారాయణస్వామి, డిప్యూటీ రిజిస్ట్రారు ఉపన్యసిస్తూ, సహకార సంఘం ద్వారా, సరంగా ఎరువులు లభించగలవన్నారు.

సత్తెనపల్లి సమితి అధ్యక్షులు శ్రీ ఒడ్డుల కోటిరెడ్డి మాట్లాడారు. పొగాకు కంపెనీ రీజినల్ మేనేజరు శ్రీ ఎస్. ఎ. డేవిడ్ ఇచ్చటచిన్న ఎక్జిబిషన్ ఏర్పాటుచేశారు. గుంటూరుజిల్లా మార్కెటింగ్ యార్డు అధ్యక్షుడు శ్రీ ఆరె వీరారెడ్డి వందన సమర్పణం చేశారు.

—:o:—

మంత్రి శ్రీ [illegible]

హైదరాబాద్, జులై 11 : వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం 13 వ తేదీకి ఖమ్మం జిల్లాలో చేసుకున్న పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

—:o:—

కొట్టాయం, జులై 11 : కొట్టాయం పురపాలకసంఘంవారు బంగ్లా కాందిశీకుల సహాయార్థం అయిదువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ఇంజనీర్ నిరుద్యోగం కొంతవరకు నివారణ

కేంద్రం తీసుకున్న చర్యల ఫలితం : 1970—71 విద్యా ఖ నివేదికలో వివరణ

న్యూఢిల్లీ, జులై 11 : నాలుగవ పంచవర్ష ప్రణాళికలో విద్య కోసం 823 కోట్ల రూపాయలను కేటాయించారు. నాలుగవ ప్రణాళికలో ప్రభుత్వరంగం పెట్టుబడిలో విద్యకు కేటాయించిన మొత్తము 5.2 శాతంగా ఉన్నది. విద్య, సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖకు సంబంధించిన 1970—71 వార్షిక నివేదికలో ఈ విషయం తెలుపబడింది.

1966—69 వార్షిక ప్రణాళికల కాలంలో విద్యపై ఖర్చు పెట్టిన మొత్తం కంటే నాలుగవ ప్రణాళికలో ఎక్కువ మొత్తమే కేటాయించడం జరిగినప్పటికీ తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టిన దానికన్నా చాలా తక్కువగా ఉన్నది. 1966—69 మధ్య కాలంలో ప్రభుత్వ రంగం పెట్టుబడులలో 4.8 శాతం సొమ్మును మాత్రమే విద్య కోసం వినియోగించారు. మూడవ ప్రణాళిక కాలంలో 6.9 శాతం సొమ్మును ఖర్చుపెట్టారు.

నాలుగవ ప్రణాళికలో కేటాయించిన 823 కోట్ల రూపాయలలోను 552 కోట్ల రూపాయలు రాష్ట్రాల రంగానికి, 271 కోట్ల రూపాయలను కేంద్ర రంగానికి విభజించారు. పారిశ్రామిక, ఆర్థిక సహకార సంస్థలు, రాష్ట్రప్రభుత్వాలు, ప్రయివేట్ రంగం పరిశ్రమల సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకున్న చర్యల ఫలితంగా ఇంజనీర్లలో నిరుద్యోగం కొంతవరకు నివారించబడినదని, ఇప్పుడు ఇంజనీర్లకు ఇతోధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నివేదికలో పేర్కొన్నారు.

అవుత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారుతున్న ఇంజనీర్ల వర్గం కొత్తగా ఆవిర్భవిస్తోంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను పునర్వ్యవస్థీకరించి, అభివృద్ధి సరచడానికి అఖిల భారత సాంకేతిక విద్యాసంస్థలవారు ఒక నిపుణుల సంఘాన్ని నియమించారు.

బంగ్లా సిబ్బందితో మసూద్ సమావేశాలు

కలకత్తాలో తటస్థ ప్రదేశంలో జరుగుతాయని పాక్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 11 : పాకిస్తానీ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ మెహిద్దీనుమసూద్‌కు, బంగ్లాదేశ్ ఏర్పాటు విశేషాత ప్రకటించిన మాజీ పాకిస్తానీ హైకమిషన్‌లోని బెంగాలీ సిబ్బందికి మధ్య ఏర్పాటయ్యే సమావేశాలు భారత ప్రభుత్వమువారు కలకత్

మెట్ట తాలూకాలకు సోమశిల పనరు

జి. సి. కొండయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11: సోమశిల ప్రాజెక్టు వల్ల నెల్లూరు జిల్లా మెట్ట తాలూకాలకే తగినంత నీరు లేదనిపిస్తున్నప్పుడు మద్రాసుకు నీరు సరఫరా చేస్తామని మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి ఎలా అంటున్నారో అశ్చర్యకరంగా ఉన్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు (సంస్థ) సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య నేడు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

శ్రీ కొండయ్య యింకా చెబుతున్నారు: నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాలకిట్టి ఉపయోగించాలనే భావనతోనే సోమశిల ప్రాజెక్టు ఉద్దేశించబడింది. కేవలం నీటితో వారికి వివాదాన్ని అధించకపోతే వారికి వేరు ఆలోచనలు లేవు.

1902 సంవత్సరం నుండి మెట్ట తాలూకాల ప్రజలు ఈ ప్రాజెక్టును నిర్మించాలని గోరుతున్నారు. పడకొండు తాలూకాలలో వర్షాభావము వల్ల కరవు పరిస్థితులు ఏర్పడినవి. మంచినీటికి కూడా కటకట ఏర్పడింది.

బావులలో కూడా నీరు యింకిపోయింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేస్తే, రైతులు అభివృద్ధి పన్నను చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నారని ప్రకటించి ఉన్నారు.

మెట్ట తాలూకాలకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడే విధంగా చేసి నెల్లూరు తాలూకాలకు స్థిరంగా నీరు దొరికే ఏర్పాటు చేసుకోవచ్చు. అపరిమితమైన ప్రాంతాలకు ఉపయోగపడేట్లు ఈ ప్రాజెక్టు ఉపయోగపడేట్లు మార్చాలి. లేకపోతే రైతులు ఆందోళన చేయక తప్పదు.

కర్నూలుజిల్లాలో ప్రతి రైతులకు సహాయంగా 24 లక్షలు మంజూరు

మంత్రి కాకాని వెల్లడి : కల్తీ ఎరువుల నిరోధానికి ప్రభుత్వం గట్టి చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 11: రాష్ట్రంలో కర్నూలు జిల్లాకు పొదుగు పిండప్రతిని చొచ్చే రైతులకు సహాయం క్రింద రు. 23 లక్షల 90 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వ్యవసాయశాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న పత్రికా విలేకరులతో చెప్పారు.

రెండు లక్షల ఎకరాలలో ప్రతి పండించే కర్నూలు జిల్లాలో సిద్ధపేట ఎకరాలలో ప్రతి పంటను వృద్ధి చేయడానికి రైతులు ఎకరానికి పంటల రోగ నివారణకు రు. 26 ఎరువుల క్రింద రు. 8, విత్తనం క్రింద రు. 2 ప్రభుత్వం ఇస్తుందని మంత్రి చెప్పారు.

ఎరువులు సక్రమమైన నాణ్యత రైతులకు సరఫరా తోడేందుకు నీలగా, కల్తీ ఎరువులను బాటాత్మగా పెట్టి పట్టుకునేందుకు వ్యవసాయ శాఖ జిల్లాకు సాలుగురు చొప్పున అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని వెల్లడించారు. వ్యవసాయ శాఖ అధికారులకు కూడా ఇందుకు సహాయ సహకారమని, పౌరసరఫరా సీరులో కల్తీ ఎరువుల అమ్మకాన్ని అరికట్టడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు.

—:o:—

ఉన్నారని ప్రకటించి ఉన్నారు.

అనంతపురం, జులై 11: ఇక్కడికి 18 మైళ్ళ దూరంలో గల పామిడి గ్రామంలో 48 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ప్రసూతి కేంద్ర భవనానికి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. పరమేశ్వరరావు 5 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

కార్గిల్ ఆస్పత్రి 78వ వార్షికోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 11: స్థానిక కార్గిల్ ఆసుపత్రి 78 వ వార్షికోత్సవము ఇటీవల జరిగింది. అఖిలభారత క్రైస్తవ వైద్య సంఘం కార్యదర్శి డాక్టర్ డేనియల్ జాక్ సభకు అధ్యక్షత వహించారు. ఆసుపత్రి స్థాయిని పెంచి ఆధునిక సౌకర్యాలు కలుగజేయగలమని ఆయన అన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులో రాష్ట్రయాలజిస్టు డాక్టర్ పి. లక్ష్మీపతిరావు సభకు ప్రారంభిస్తూ జనరల్ ఆసుపత్రులో వ్యాధులు రోగాలకు ఆధునిక పద్ధతిలో చికిత్స నెయడానికి రూ. 50 లక్షల విలువగల సామగ్రి సమకూర్చబడ్డారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 35—40 మధ్య వయస్సు వారిలో వ్యాధులు వ్యాధులు పరిగణించాలని ఆయన చెప్పారు.

కలెక్టర్ పెర్సనల్ అసిస్టెంట్ శ్రీ టి. జె. సాలమన్, శ్రీ పి. వి. ఎస్. ధన్, శ్రీ ఆర్. జె. సుందరరావు, శ్రీ ఇప్పుయ్య ప్రభృతులు ప్రసంగించారు.

కార్గిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. ఎలిజిపిక్ నివేదిక చదివారు. తొలుత శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు స్వాగతం చెప్పారు.

పొగాకు రైతులసమస్యలు: ఏడిగా బోర్డు ఆవశ్యకత

కేంద్ర మంత్రికి శ్రీ రంగా, బుచ్చయ్యచౌదరిల విజ్ఞప్తి

విజయవాడ, జులై 11: పొగాకు ఉత్పత్తిదార్ల, ప్రధానంగా దొరపొగాకు ఉత్పత్తిదార్ల సమస్యలు పరిశీలించుటకు ఉన్నతాధికార సంఘాన్ని కేంద్రప్రభుత్వం నియమించవలసిన పరిస్థితి ఏర్పడినదని, ఇక ఆలస్యం లేకుండా అట్టి ఉన్నతాధికార పరిశీలక సంఘాన్ని నియమించుటం అవసరమని, కేంద్ర సహాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండేకు శ్రీ రంగా, శ్రీ కె. బుచ్చయ్య చౌదరి, ఎం. ఎల్. ఏ., ఇటీవల ఒక విజ్ఞప్తి పత్రంలో సూచించారు. పరుగతి సౌకర్యాలు ఎరువులు, బోర్డు, వేర్‌హౌసింగ్ సౌకర్యాలు, మొదలయినవాటి విషయంలో రైతుల అవసరాలను తీర్చాలని వారు కోరారు. ఎగుమతి సంస్థలతోను, సిగరెట్టు ఉత్పత్తిదార్లతోను పొగాకు ఉత్పత్తిదార్ల సంబంధాలను మెరుగుపరచడానికి కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

లాభదాయకమైన ధరలు పంటల భీమా, స్వల్ప వడ్డీలకు పరుగతి సౌకర్యం సమకూర్చాలని కూడా వారు కోరారు.

పొగాకు ఉత్పత్తి అభివృద్ధికి, విదేశీమారక ద్రవ్యం ఆర్జనకో 10వ వంతుకూడా వినియోగించటం జరగటంలేదని వారు పేర్కొన్నారు.

సంవత్సర ఎగుమతికి సబ్సిడీ సౌకర్యం కల్గిస్తున్న భారతప్రభుత్వము, దొరపొగాకు ఎగుమతికి కూడా ఆ విధంగా సహాయం చేయటం అవసరం అనీ, దొరపొగాకు వలన చెప్పదగినంత విదేశీమారకద్రవ్యం లభిస్తుందనీ, వారు పేర్కొన్నారు.

ఉన్నతాధికార పరిశీలక సంఘములో ఆయా రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, ఉత్పత్తిదార్ల ప్రతినిధులు, ఎగుమతిదారులు, వ్యాపారస్థుల ప్రతినిధులు, సెంట్రల్ ఎక్సయిజు, ఎగుమతి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారుల తోడ్పాటు ఉండాలని వారు సూచించారు.

కోగంటి విజ్ఞప్తి

